teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 363 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | మంగళవారం | 27 మే 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.


## ఓబీసీ ప్రతినిధులతో ఏఐసీసీ కీలక సమావేశం

కులగణన విషయాన్నీ ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ నిర్ణయం

పీసీసీ చీఫ్, బీసీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరు






## బాసర ఐఐఐటి నోటిఫికేషన్ కీలక అప్డేట్

ఈనెల 28న విడుదల చేస్తున్నట్లు ప్రకటన

త్వరలో వెల్లడికానున్న ప్రవేశాల షెడ్యూల్

.. వివరాలు 2లో




## సురవరం ప్రతాపరెడ్డి వర్సిటీలో ప్రవేశాలకు దరఖాస్తు ఆహ్వానం

విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రకటన విడుదల

ఆలస్య రుసుముతో జూన్ 30 వరకు అవకాశం

.. వివరాలు 2లో



# తెలంగాణలోకి నైరుతి

తెలంగాణలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయని భారత వాతావరణ శాఖ ప్రకటించింది. ఊహించిన సమయం కంటే ఈ ఏడాది ముందుగానే రాష్ట్రంలోకి నైరుతి రుతుపవనాలు ఎంటర్ అయ్యాయని పేర్కొంది. నైరుతి రుతుపవనాలు చురుకుగా కదులుతున్నాయని ఈ రోజు తెలంగాణలోని మహబూబ్‌నగర్ జిల్లాలోకి ప్రవేశించాయన్నారు. 12 నుండి 13 రోజులు ముందుగానే నైరుతి పవనాలు ఎంటర్ అయ్యాయని చెప్పారు.

13 రోజులు ముందుగానే నైరుతి పవనాలు ఎంటర్

ఈ ఏడాది భారీ వర్షాలు కురిసే అవకాశం

ప్రకటన విడుదల చేసిన భారత వాతావరణ శాఖ

## కేసీఆర్ తనకు తాను ఒక చక్రవర్తిల వ్యవహరిస్తారు

ఆయనకు ఎవరు ఎదురు చెప్పవద్దు, విమర్శించవద్దు

ఆయన పనులను తప్పుపట్టద్దు

20 ఏళ్ళు కేసీఆర్ తో ఉన్నాను.. అన్ని గమనించాను

కేసీఆర్ వ్యక్తిగత అంశాలపై ఈటెల సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్, మే 26 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు ఆయన కుమార్తె, ఎమ్మెల్సీ కవిత రాసిన లేఖ వ్యవహారం గులాబీ పార్టీలో దుమారం రేపుతోంది. కవితకు పార్టీకి మధ్య ఏం జరిగింది. ఈ ఎపిసోడ్ లో ఇంకేం జరగబోతున్నదనే చర్చ రోజు రోజుకు ఉత్కంఠ రేపుతోంది. ఈ క్రమంలో కేసీఆర్ వ్యక్తిగత అంశాలపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఆసక్తికర వ్యాఖ్యలు

మిగతా 2 లో



## ఫోన్ ట్యాపింగ్ కేసులో A1 ప్రభాకర్ రావుకు షాక్

అభ్యర్థనను తోసిపుచ్చిన అమెరికా ప్రభుత్వం

తమ దేశంలో ఆశ్రయం కల్పించబోమని స్పష్టం

వచ్చే నెల 20న నాంపల్లి కోర్టులో హాజరుకు ఆదేశాలు

హాజరుకాకపోతే నేరస్థుడిగా పరిగణించే అవకాశం

తెలంగాణ బ్యూరో, మే 26 (తీన్మార్ న్యూస్): ఫోన్ ట్యాపింగ్ కేసులో A1గా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు అరెస్ట్ నుంచి తప్పించుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తూ తన క్రిమినల్ మైండ్‌కు పదును పెడుతున్నారు. ఈ మేరకు

మిగతా 2 లో

## మావోయిస్టుల మృతదేహాలను బంధువులకు అప్పజెప్పాలి



కుటుంబ సభ్యులు, అంబులెన్స్ డ్రైవర్లపై వేధింపులు ఆపాలి

మృతదేహాలతో చట్టపరమైన ప్రొటోకాల్ పాటించాలి

ఛత్తీస్ గఢ్ ప్రభుత్వాన్ని పీస్ కమిటీ డిమాండ్

తెలంగాణ బ్యూరో, మే 26 (తీన్మార్ న్యూస్): ఛత్తీస్ గఢ్ లో మే 21న జరిగిన ఎన్ కౌంటర్ లో చనిపోయిన మావోయిస్టు ప్రధాన కార్యదర్శి నంబాళ్ల కేశవరావు సహా మావోయిస్టులందరి మృతదేహాలను వారి బంధువులకు అప్పజెప్పాలని పీస్ కమిటీ ఛత్తీస్ గఢ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఏమాత్రం ఆలస్యం చేయకుండా మృతదేహాలన్నింటిని వారి

మిగతా 2 లో



## ట్రాన్స్ జెండర్ల ట్రాఫిక్ అసిస్టెంట్లతో సీతక్క సమావేశం

సకాలంలో విధులకు హాజరై అంకిత భావాన్ని ప్రదర్శించారు

ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్లు సత్తాను చాటారు

సమావేశంలో మంత్రి సీతక్క

హైదరాబాద్, మే 26 (తీన్మార్ న్యూస్): సచివాలయంలో ట్రాఫిక్ అసిస్టెంట్లుగా విధులు నిర్వర్తిస్తున్న ట్రాన్స్ జెండర్లతో మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సమావేశం అయ్యారు. ఈ మీటింగ్ కు హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనిత రామచంద్రన్ తో పాటు ఇతర ఉన్నతాధికారులు హాజరు అయ్యారు. గత ఆరు నెలల క్రితం ప్రయోగాత్మకంగా 44 మందిని

మిగతా 2 లో



## ఈ దశాబ్దపు అతి పెద్ద మోసం కాంగ్రెస్ మేనిఫెస్టోనే

బీఆర్ఎస్ పార్టీని వీడిన ఎమ్మెల్యేలకు బుద్ధి చెప్పాలి

పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ లో చేరిక

ఈ నేపథ్యంలో తెలంగాణ భవన్ లో కేటీఆర్ వ్యాఖ్యలు

2

## అందాల పోటీలు ఎవరి కడుపు నింపుతాయ్

విత్తనాలు, చేపపిల్లల పంపిణీకి ప్రభుత్వం దగ్గర పైసల్లేవ్

అందాల పోటీల కోసం రూ.200 కోట్లు ఖర్చు..!

మాజీ మంత్రి హరీష్ రావు ఫైర్



02

## తెలంగాణను దేశంలో మొదటిస్థానానికి తీసుకెళ్తాం

దేశం, ప్రపంచం తెలంగాణ వైపు చూస్తున్నాయ్

ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

02



## విద్యుత్ కార్మికులకు కోటి రూ. పైబడి ప్రమాద బీమా



ప్రాణాలు కోల్పోయిన కార్మికుని కుటుంబానికి కోటి రూ. చెక్కు

దేశ చరిత్రలోనే ఒక రికార్డు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



## కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు

ఫార్ములా ఈ కారు రేసు కేసులో జారీ

ఈ నెల 28న విచారణకు హాజరు కావాలి : ఏసీబీ

విషయాన్ని ఎక్స్‌లో ట్వీట్ చేసిన కేటీఆర్

# తెలంగాణలోకి ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు

తెలంగాణ బ్యూరో, మే 26 (తీన్మార్ న్యూస్): తెలంగాణలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయని భారత వాతావరణ శాఖ ప్రకటించింది. ఊహించిన సమయం కంటే ఈ ఏడాది ముందుగానే రాష్ట్రంలోకి నైరుతి రుతుపవనాలు ఎంటర్ అయ్యాయని పేర్కొంది. నైరుతి రుతుపవనాలు చురుకుగా కదులుతున్నాయని ఈ రోజు తెలంగాణలోని మహబూబ్‌నగర్ జిల్లాలోకి ప్రవేశించాయన్నారు. 12 నుండి 13 రోజులు ముందుగానే నైరుతి పవనాలు ఎంటర్ అయ్యాయని చెప్పారు. దీని ప్రభావంతో ఈ ఏడాది భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. గతేడాది మాదిరిగానే సగటు కంటే అధిక వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉందన్నారు. 2020లో కూడా ఇదే విధంగా ముందుగానే రాష్ట్రంలోకి నైరుతి రుతుపవనాలు వచ్చాయని అన్నారు. ఆ సంవత్సరం భారీ వర్షాపాతం నమోదైందని చెప్పారు. ఈ ఏడాది కూడా అలానే ఉండే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం దక్షిణ తెలంగాణలోకి ఎంటర్ అయిన రుతుపవనాలు పరిస్థితులు అనుకూలంగా ఉంటే ఉత్తర తెలంగాణలోకి కూడా ప్రవేశించే అవకాశం ఉందన్నారు. సోమవారం నుండి రాబోయే నాలుగు రోజుల పాటూ తెలంగాణ వ్యాప్తంగా తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పారు.



## మావోయిస్టుల మృతదేహాలను బంధువులకు అప్పజెప్పాలి



మొదటి పేజీ తరువాయి

కుటుంబాలకు వెంటనే అందజేయాలని, కుటుంబ సభ్యులు, అంబులెన్స్ డ్రైవర్లు, సహాయంగా వచ్చిన వారిపై అన్ని రకాల వేధింపులను ఆపాలని కోరింది. మృతుల గౌరవానికి సంబంధించిన రాజ్యాంగ, న్యాయపర, అంతర్జాతీయ బాధ్యతలను పూర్తిగా అమలు చేయాలని, దేశీయ, అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా, తిరుగుబాటు నిరోధక కార్యకలాపాలలో మరణించిన వారి మృతదేహాలతో వ్యవహరిచడానికి చట్టపరమైన ప్రోటోకాల్ పాటించాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు పీస్ కో ఆర్డినేషన్ కమిటీ తరపున ప్రొ.హరగోపాల్, ప్రొ.జి లక్ష్మణ్, డా. ఎం.ఎఫ్. గోపినాథ్, కవితా శ్రీవాత్సవ, క్రాంతి చైతన్య, మీనా కందసామి సోమవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. మృతదేహాలకు పోస్టుమార్టం పూర్తి చేసిన తర్వాత వారి కుటుంబీకులకు అప్పగిస్తామని ఛత్తీస్ గఢ్ అడ్వకేట్ జనరల్ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ముందు హామీ ఇచ్చినా ఇప్పటి వరకు వాటిని అప్పగించలేదని ఇది ఆందోళనకరం అని అన్నారు.

**మృతదేహాలను కుళ్లిపోయేలా చేస్తున్నారు:**

మృతదేహంతో గౌరవప్రదంగా వ్యవహరిచాలనే హక్కు ఉల్లంఘిస్తోందని, మృతదేహాలను గౌరవంగా భద్రపరచాలనే స్పష్టమైన చట్టపరమైన,నైతిక బాధ్యత ఉన్నప్పటికీ వాటిని కోల్డ్ స్టోరేజ్ లో భద్రపరచకుండా కుళ్లిపోయేలా వదిలేశారనే ఆరోపణలు మరింత ఆందోళన కలిగిస్తోందని పీస్ కమిటీ పేర్కొంది. ఇలా వ్యవహరించడం వైద్య, చట్ట పమైన ప్రోటోకాల్ ను తీవ్రంగా ఉల్లంఘించడమేనని మరణించిన వ్యక్తితో అమానవీయంగా వ్యవహరించడం, విషాదంలో ఉన్న కుటుంబాలకు మరింత మానసిక ఆందోళనను కలిగించడమేనని పేర్కొంది. అంత్యక్రియల ఊరేగింపుల వల్ల శాంతిభద్రతల సమస్య వస్తుందని పేర్కొంటూ ఇద్దరి మృతదేహాలను అప్పగించడాన్ని డిప్యూటీ సొలిసిటర్ జనలర్ వ్యతిరేకించడం మాకు చాలా బాధ కలిగించిందని పీస్ కమిటీ పేర్కొంది. సంతాపాన్ని నేరంగా పరిగణించే ఈ సమర్థన దుర్మార్గ మైనదని రాజ్యాంగానికి వ్యతిరేకమని తెలిపింది. అంతిమ సంస్కారాలు చేయడానికి తాము ఎలాంటి షరతులకైనా కట్టుబడి ఉండటానికి సిద్ధంగా ఉన్నానమని కుటుంబాలు కోర్టుకు తెలిపినా ఇంకా మృతదేహాలను వారి కుటుంబసభ్యులకు అప్పగించకపోవడం ఇది మానవ హక్కుల ఉల్లంఘన మాత్రమే కాదని మనుషుల దుఃఖాన్ని అడ్డుకోవడం కూడా అన్నారు.

## కేటీఆర్‌కు "ఏసీబీ" నోటీసులు

హైదరాబాద్, మే 26 (తీన్మార్ న్యూస్): మాజీ మంత్రి కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు జారీ చేసింది. ఫార్ములా ఈ కారు రేసు కేసులో నోటీసులు అందించింది. ఈ నెల 28న విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొంది. ఈ క్రమంలో ఏసీబీ తనకు నోటీసులు జారీ చేసిన విషయాన్ని కేటీఆర్ ఎక్స్‌లో ట్వీట్ చేశారు. ఫార్ములా ఈ కేసులో మే 28న విచారణకు హాజరు కావాలని ఏసీబీ నాకు నోటీసు ఇచ్చింది. చట్టాన్ని గౌరవించే పౌరుడిగా, కేసు పూర్తిగా రాజకీయ వేధింపు అయినప్పటికీ, నేను ఖచ్చితంగా ఏజెన్సీలతో సహకరిస్తాను. ఇప్పటికే పలు కార్యక్రమాల కోసం లండన్, అమెరికాకు వెళ్లాలని ప్లాన్ చేసుకున్నాను. నేను తిరిగి వచ్చిన వెంటనే వారి ముందు హాజరవుతాను. ఏసీబీ అధికారులకు కూడా ఇదే విషయాన్ని లిఖితపూర్వకంగా తెలిపాను అని అన్నారు.

అదే సమయంలో 48 గంటల క్రితం, నేషనల్ హెరాల్డ్ కేసులో డబ్బు సరఫరా చేసినందుకు ఈడీ ఛార్జిషీట్‌లో రేవంత్ రెడ్డి పేరు కనిపించింది. నీలాండరింగ్ కేసులో రేవంత్ రెడ్డి ప్రమేయం ఉందని ఒక్క బిజెపి నాయకుడు కూడా రేవంత్ రెడ్డిపై ఒక్క మాట కూడా మాట్లాడలేదు అని ప్రశ్నించారు.

## ఈ దశాబ్దపు అతి పెద్ద మోసం కాంగ్రెస్ మేనిఫెస్టోనే



గద్వాల్, మే 26 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ పార్టీని వీడిపోయిన ఎమ్మెల్యేలకు ఉప ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. 18 నెలల కాంగ్రెస్ పరిపాలన చూశాక ఈ దశాబ్ధపు అతి పెద్ద మోసం కాంగ్రెస్ మేనిఫెస్టోనేనన్నారు. సోమవారం తెలంగాణ భవన్ లో గద్వాల నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ లో చేరారు. వారందరికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కేటీఆర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ దరిద్రాన్ని ఎన్ని రోజులు చూడాలి మళ్లీ కేసీఆర్ వచ్చేలా ఏదైనా ఉపాయం చూడరాదా అని ప్రజలు అంటున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. దీనికి ఉపాయమేమి లేదని ఏ పది మంది ఎమ్మెల్యేలు మన పార్టీని వీడి పోయారో ఆ పదిమందికి ఉపఎన్నికల్లో కర్రుకాల్చి వాత పెట్టడమే ఉపాయం అన్నారు. కుండ పగిలితే పగిలింది కుక్కబుద్ధి తెలిసింది అన్న చందంగా మనోడెవడో మనతో ఉంటూనే వెన్నుపోటు పొడిచేదెవడో తెలిసిందన్నారు. ఆవేశంతో కాదు బాధతో చెప్తున్నానని ఈ పది మంది ఎమ్మెల్యేలకు బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు.

**రేవంత్ వచ్చాక ఆ నినాదం మారిపోయింది:**

50 ఏళ్లు అధికారం ఇస్తే కనీసం మంచినీళ్లు ఇవ్వలేదు, కడుపునిండా బువ్వపెట్టని కాంగ్రెస్ పార్టీని ఎవరైనా నమ్ముతారా అని అనుకున్నాం. కానీ కొన్ని నియోజకవర్గాల్లో ఆ పార్టీని నమ్మి బొక్కబోర్లా పడ్డారని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో మనందరి నినాదం నీళ్లు, నిధులు, నియామకాలు అయితే ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక ఆ నినాదం మారిపోయిందని బీఆర్ఎస్ మీద నిందలు, బిల్డర్లు, కాంట్రాక్టర్లతో దందాలు, రాహుల్ గాంధీకి చందాలుగా మారిపోయిందన్నారు. రేవంత్ రెడ్డి మాటలను వింటుంటే ఆయన మానసిక స్థితిపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. చార్మినార్ ను రాచరికపు ఆనవాళ్లు అన్న రేవంత్ రెడ్డి ప్రపంచ సుందరాంగులను అక్కడికే తీసుకెళ్లి ఫోటో షూట్ చేయించారని సెటైర్ వేశారు.

## ట్రాన్స్ జెండర్ల "ట్రాఫిక్ అసిస్టెంట్ల"తో సీతక్క సమావేశం

మొదటి పేజీ తరువాయి

ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్లను తెలంగాణ ప్రభుత్వం నియమించింది. దేశంలో మొట్ట మొదటిసారిగా ట్రాఫిక్ అసిస్టెంట్గా ట్రాన్స్ జెండర్లను తీసుకుంది. కేవలం పది రోజుల్లోనే ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్ను నియమించి తెలంగాణ సర్కార్ రికార్డు సృష్టించింది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్లు అంటే సమాజంలో చిన్న చూపు ఉందన్నారు. కానీ దాన్ని అధిగమించి ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్లు తమ సత్తాను చాటారు. ట్రాన్స్ జెండర్లకు అవకాశాలు కల్పిస్తే రాణిస్తామని ట్రాఫిక్ అసిస్టెంట్లు నిరూపించారు. గత ఆరు నెలల్లో సకాలంలో విధులకు హాజరై తమ అంకిత భావాన్ని ప్రదర్శించారని తెలిపారు. ఎంతో క్లిష్టమైన ట్రాఫిక్ డ్యూటీని క్రమశిక్షణతో వహిస్తున్నారు. ప్రతి ఒక్కరిలో సమర్థత ఉంటుందని ట్రాఫిక్ అసిస్టెంట్లుగా పని చేస్తున్న ట్రాన్స్ జెండర్లు గొప్ప ఉదాహరణగా నిలుస్తున్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలోని ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్లను నియమించాం. ఈ విషయాన్ని కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాజస్థాన్ లోని ఉదయపూర్ లో నిర్వహించిన చింతన్ శివిర్ లో నేను ప్రత్యేకంగా ప్రస్తావించాను అని మంత్రి సీతక్క వెల్లడించారు. ఇక, తెలంగాణ మోడల్ ను ఆదర్శంగా తీసుకుని ఇతర రాష్ట్రాలు కూడా ఫాలో అవుతున్నాయని మంత్రి సీతక్క తెలిపారు. దేశానికి ఆదర్శంగా తెలంగాణ నిలుస్తోంది. ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్లు తమను తాము నిరూపించుకున్నారు. పోలీస్ శాఖలోనే కాకుండా ఇతర శాఖలో కూడా ట్రాన్స్ జెండర్లను నియమించే ఆలోచనతో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారు. ఎక్కడ ట్రాన్స్ జెండర్ల మీద వివక్షత లేకుండా అన్ని రంగాల్లో వారికి అవకాశాలు కల్పిస్తాము అన్నారు. ట్రాన్స్ జెండర్లందరికీ ట్రాఫిక్ అసిస్టెంట్లు ఆదర్శంగా నిలుస్తున్నారు. వీరిని స్ఫూర్తిగా తీసుకుని మరింత మంది గౌరవప్రద ఉద్యోగాలు చేసేందుకు ముందుకు రావాలి అని మంత్రి పిలుపునిచ్చారు. పోలీస్ డ్రెస్ లో ట్రాన్స్ జెండర్లను చూసి సామాన్యులు సెల్యూట్ చేస్తున్నారు. ఒకప్పుడు అవమానాలు ఎదుర్కొన్న ట్రాన్స్ జెండర్లు ఇప్పుడు అపూర్వ గౌరవాన్ని అందుకుంటున్నారు అని చెప్పుకొచ్చారు. సీఎం ఇచ్చే అవకాశాలను ట్రాన్స్ జెండర్లు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సీతక్క తెలిపారు.

## విద్యుత్ కార్మికులకు కోటి రూ. పైబడి ప్రమాద బీమా




హైదరాబాద్, మే 26 (తీన్మార్ న్యూస్): విద్యుత్ కార్మికులకు కోటి రూపాయలకు పైబడి ప్రమాద బీమా అందించడం దేశ చరిత్రలోనే ఒక రికార్డు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం ఉదయం ప్రజాభవన్ లో ఎన్‌పీడీసీఎల్ పరిధిలో విధులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన జోగు నరేశ్ కుటుంబ సభ్యులకు కోటి రూపాయల ప్రమాద బీమా చెక్కుతో పాటు విద్యుత్ శాఖలో రమేశ్ శ్రీమతికి కారుణ్య నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ విద్యుత్ కార్మికునికి కోటి రూపాయల ప్రమాద బీమా చెక్కును అందించడం కేవలం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వంలోని సాధ్యం అయ్యిందని తెలిపారు. గతంలో కార్మికుల కోసం ఏ ప్రభుత్వం ఇంత గొప్పగా ఆలోచన, ప్రయత్నం చేయలేదని విమర్శించారు. ప్రమాద బీమా, కారుణ్య నియామక పత్రం అందించడం ప్రభుత్వ ఆలోచనకు, కార్యాచరణకు, మానవీయ కోణానికి అద్దం పడుతుందని తెలిపారు. కార్మికులకు ప్రమాద బీమా పథకాన్ని మొదట సింగరేణిలో ప్రవేశపెట్టి అనంతరం విద్యుత్ సంస్థల్లోనూ ఆచరణలోకి తీసుకువచ్చిన విషయాన్ని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. కోటి రూపాయల పైబడి ప్రమాద బీమా విద్యుత్ సంస్థలో పనిచేసే కార్మికుల అందరిలో ఓ కొత్త భరోసా నింపుతుందన్నారు. విద్యుత్ ఉద్యోగులు అంకితభావంతో రాష్ట్ర ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. ప్రభుత్వ ఆలోచనను సమర్థవంతంగా అమలు చేసిన ఎన్‌పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డిని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం అభినందించారు. కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి విద్యుత్, బ్యాంకు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణను దేశంలో మొదటిస్థానానికి తీసుకెళ్తాం

హైదరాబాద్, మే 26 (తీన్మార్ న్యూస్): దేశంలో తెలంగాణను మొదటిస్థానానికి తీసుకెళ్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. దేశం, ప్రపంచం తెలంగాణ వైపు చూస్తున్నాయని చెప్పారు. కులగణన చేసిన తీరును రాష్ట్రాలు తెలుసుకుంటున్నాయని అన్నారు. భట్టి విక్రమార్క నాగర్‌కర్నూల్ జిల్లాలోని పోల్కంపల్లి, బొమ్మంపల్లి, పదర సబ్‌స్టేషన్లను వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు దెయ్యాలను వదిలించుకుని తమకు గెలిపించారని చెప్పారు. దెయ్యాలకు నాయకత్వం వహించే వ్యక్తి దేవుడా అంటూ కేసీఆర్‌పై సెటైర్ వేశారు. పాలమూరు జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెడుతున్నామని, పాలమూరు ప్రాజెక్టులు వేగంగా పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. అధికారంలో ఉన్న పదేళ్లలో కేసీఆర్ గిరిజనుల గురించి ఆలోచించారా అని ప్రశ్నించారు. భూమి లేని నిరుపేదలకు తమ ప్రభుత్వం ఏడాదికి రూ.12 వేలు ఇస్తోందని చెప్పారు. రాష్ట్రంలో ఇల్లు లేని కుటుంబం ఉండకూడదని ప్రభుత్వం భావిస్తోందని అన్నారు. ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షలకు తగ్గకుండా ఇవ్వాలని భావిస్తున్నట్టు చెప్పారు. విద్యా వ్యవస్థను కూడా గాడిలో పెడుతున్నామని వెల్లడించారు.

## ఓబీసీ ప్రతినిధులతో ఏఐసీసీ కీలక సమావేశం



తెలంగాణ బ్యూరో, మే 26 (తీన్మార్ న్యూస్): తమ ఒత్తిడి వల్లే కేంద్ర ప్రభుత్వం కులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకుందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ నిర్ణయించింది. సోమవారం ఢిల్లీలోని ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్ లో ఓబీసీ ప్రతినిధులతో కీలక సమావేశం నిర్వహించింది. ఈ సమావేశానికి ఏఐసీసీ జనరల్ సెక్రటరీతో పాటు తెలంగాణ నుంచి పీసీసీ చీఫ్, బీసీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ బీసీ నేతల బృందం హాజరైంది. ఈ సమావేశంలో కులగణను ప్రజల్లోకి తీసుకెళ్లడంపై నేతలకు అధిష్టానం కీలక దిశానిర్దేశం చేస్తున్నట్లు సమాచారం.

**దేశానికే ఆదర్శంగా తెలంగాణ:పొన్నం**

దేశానికే ఆదర్శంగా తెలంగాణలో కులగణన జరిగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ సమావేశానికి ముందు మీడియాతో మాట్లాడిన ఆయన తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులసర్వే దారిలోనే కేంద్రం కూడా దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించబోతున్నదన్నారు. కులగణనతోనే దేశంలో బలహీనవర్గాలకు న్యాయం దక్కుతుందని జనాభా ప్రకారం వాటా దక్కాలనేది రాహుల్ నినాదం అన్నారు. కులగణన చేపట్టాలని కేంద్రం నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో బలహీనవర్గాలకు మేలు జరిగేలా ఎలాంటి చర్యలు తీసుకోవాలో కార్యాచరణపై సోమవారం సమావేశంలో చర్చిచమన్నారు. కులగణన ఎవరికి వ్యతిరేకం కాదన్నారు. కులగణన ద్వారా ఇన్నాళ్లు అవకాశం దక్కని బీసీలంతా ప్రజాస్వామ్య వేదికలో భాగస్వామ్యం అవుతారన్నారు. తెలంగాణ చేపట్టిన కులగణను విధివిధానాలపై ఓ పుస్తకాన్ని తీసుకువచ్చి కేంద్ర ప్రభుత్వానికి ఇస్తామన్నారు. బీసీలకు మేలు జరగాలన్నదే రాహుల్ గాంధీ ఆలోచన అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.

## కేసీఆర్ తనకు తాను ఒక చక్రవర్తిల వ్యవహరిస్తారు



మొదటి పేజీ తరువాయి

చేశారు. కేసీఆర్ ఒక వ్యక్తిపై నెగిటివ్ అభిప్రాయం ఏర్పాటు చేసుకుంటే ఇక అతకడం అసాధ్యం అన్నారు. కూతురు కవిత విషయంలోనూ ఎక్కడో అలాంటి నెగిటివ్ అభిప్రాయం వచ్చి ఉంటుందన్నారు. తాజాగా ఓ చానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడిన ఈటల కేసీఆర్ కు సంబంధించిన పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. కేసీఆర్ తనకు తాను ఒక చక్రవర్తిల వ్యవహరిస్తారు. ఆయనకు ఎవరు ఎదురు చెప్పవద్దు, విమర్శించవద్దు. ఆయన పనులను తప్పుపట్టద్దు. 20 ఏళ్ళు కేసీఆర్ తో ఉన్నానని చాలా దగ్గరగా అన్ని గమనించారు. ఆయన ఛత్రంలో ఇమడని వారిని కేసీఆర్ దగ్గరకు రానివ్వరన్నారు. కేసీఆర్ రాచరికపు పోకడలు, నియంతృత్వం, నమ్ముకున్నోళ్లను ఆయన నట్టేట ముంచే పద్ధతి, వ్యక్తులను వాడుకుని వదిలేసే నైజం ఫలితమే రాజకీయంగా ఆయనను బొందపెట్టిందన్నారు. కవితకు వాళ్ల కుటుంబంలో ఎక్కడో ఏదో తేడా వచ్చిందని ఇక అతికే ప్రసక్తే లేదని హాట్ కామెంట్స్ చేశారు.

**ఎక్కడున్నా వదలడు.**

కేసీఆర్ కు మనం ట్యూన్ కావాల్సిందే తప్ప ఆయన మనకు ట్యూన్ కారని కూలిపోయే వరకు నేనే గొప్ప అనుకునే వ్యక్తి కేసీఆర్ అన్నారు. వాస్తవాన్ని అంగీకరించే మూడ్ లో కేసీఆర్ లేరని చెప్పారు. కేసీఆర్ మనసులో పడ్డవాడిని ఎక్కడున్నా ఎప్పుడైనా మళ్లీ అవకాశం వస్తే ఖతం పట్టిస్తారని హాట్ కామెంట్స్ చేశారు. ఒక వేళ దగ్గరకు తీసినా ఆయనకు అవసరం వచ్చినప్పుడు మళ్లీ బొందపెట్టే ప్రయత్నమే చేస్తారు తప్ప అన్ని మర్చిపోయి ముందుకు తీసుకువెళ్లరని అన్నారు. కేసీఆర్ ఎవరినైనా టార్గెట్ చేస్తే ఆయనకు మరో పని చేయరని అదే పనిమీద ఉంటారని అందులో ఎవరికి మినహాయింపు లేదన్నారు. గతంలోనూ హరీశ్ రావు, ఈటల కలిసి సొంత పార్టీ పెట్టబోతున్నారని జరిగిన ప్రచారం పై స్పందిస్తూ నమ్మకం లేని వాళ్లకు సుఖం తక్కువ అని సెటైర్ వేశారు. ఎవరో చెప్పిన మాటలు విని కేసీఆర్ తనను దూరం చేసుకున్నారని బయటకు వెళ్లడాకి కారణం ఎవరని ప్రశ్నించారు. హరీశ్ రావు ఎపిసోడ్ ఈనాటిది కాదని 2016 నుంచి నడుస్తోందని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బీజేపీతో హరీశ్ రావు టచ్ లో ఉన్నారంటూ జరుగుతున్న ప్రచారంపై ఈటల స్పందించారు. ఆయన మాతో టచ్ లో లేరని అన్నారు.

## బాసర ఐఐఐటి నోటిఫికేషన్ కీలక అప్డేట్

బాసర, మే 26 (తీన్మార్ న్యూస్): బాసరలోని రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జి టెక్నాలజీస్ (ఆర్జీయూకేటీ) 2025-26 లో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల కానుందని విశ్వవిద్యాలయ అధికారులు తెలిపారు. 6 ఏళ్ల ఇంటిగ్రేటెడ్ బీటెక్ ప్రోగ్రామ్‌లో ప్రవేశాలకు సంబంధించిన నోటిఫికేషన్‌ను ఈనెల 28న విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రవేశాల షెడ్యూల్ త్వరలో విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో వివరాలను వెల్లడిస్తామని పేర్కొన్నారు . వివరాలకు, తాజా సమాచారం కోసం విశ్వవిద్యాలయ అధికారిక వెబ్‌సైట్‌ను www.rgukt.ac.in సందర్శించాలని సూచించారు.

## సురవరం ప్రతాపరెడ్డి వర్సిటీలో ప్రవేశాలకు దరఖాస్తు ఆహ్వానం

హైదరాబాద్, మే 26 (తీన్మార్ న్యూస్): 2025 విద్యా సంవత్సరానికి సంబంధించి సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం నిర్వహించే రెగ్యులర్ కోర్సుల్లో ప్రవేశాలకు అర్హత కలిగిన విద్యార్థుల నుంచి దరఖాస్తులను కోరుతున్నారు. ఈ మేరకు సోమవారం విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఒక ప్రకటన విడుదల చేశారు. శిల్పం- చిత్రలేఖనం, డిజైన్స్, సంగీతం, రంగస్థలం, శాస్త్రీయ నృత్యం (కూచిపూడి, ఆంధ్రనాట్యం), జానపదం, తెలుగు, చరిత్ర- పర్యాటకం, భాషాశాస్త్రం, జర్నలిజం, జ్యోతిష్యం, యోగా లాంటి తదితర అంశాలలో తెలుగు విశ్వవిద్యాలయం పీజీ, యూజీ, పీజీ డిప్లొమా, డిప్లొమా, సర్టిఫికెట్ కోర్సులను నిర్వహిస్తోంది. కోర్సుల్లో ప్రవేశాల కోసం అర్హత కలిగి ఆసక్తిగల విద్యార్థుల నుంచి విశ్వవిద్యాలయం వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్ దరఖాస్తులను కోరుతున్నారు. పూర్తి వివరాల కోసం www.teluguuniversity.ac.in & www.pstucet.org వెబ్‌సైట్‌లను సందర్శించాలని సూచించారు. దరఖాస్తులను జూన్ 26 వ తేదీలోగా, ఆలస్య రుసుము (లేట్ ఫీజు)తో జూన్ 30 లోగా విశ్వవిద్యాలయానికి సమర్పించాలని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఒక ప్రకటనలో సూచించారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో A1 ప్రభాకర్ రావుకు షాక్

మొదటి పేజీ తరువాయి

ఆయన గత సంవత్సరం నవంబర్ 29న తనపై రాజకీయ కక్షతోనే తెలంగాణ ప్రభుత్వం కేసు పెట్టిందని తనను రాజకీయ శరణార్థిగా గుర్తించాలంటూ అమెరికా ప్రభుత్వానికి పిటిషన్ అందజేసిన విషయం విదితమే. ఈ క్రమంలోనే తాజాగా ఆయనకు ఊహించని షాక్ తగిలింది. ఈ మేరకు ఆయన ఇచ్చిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన అక్కడి ప్రభుత్వం ప్రభాకర్ రావును అభ్యర్థనను తోసిపుచ్చింది. తమ దేశంలో ఎట్టి పరిస్థితుల్లో ఆశ్రయం కల్పించబోమని తేల్చి చెప్పింది. మరోవైపు ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావు వచ్చే నెల 20న విచారణకు నాంపల్లి కోర్టులో హాజరు కావాల్సి ఉంది. ఒకవేళ ఆయన కోర్టుకు హాజరు కాని పక్షంలో ప్రకటిత నేరస్థుడిగా పరిగణించే అవకాశాలు ఉన్నాయి. కాగా, ప్రభాకర్ రావును స్వదేశానికి రప్పించడంలో ఇప్పటికే కీలక అడుగు పడింది. ఇంటర్‌పోల్ గత మార్చి 10న జారీ చేసిన రెడ్ కార్నర్ నోటీసుల అమలు ప్రక్రియను అమెరికా ప్రభుత్వం ముమ్మరం చేసింది. అయితే, ప్రభాకర్ రావును భారత్‌కు పంపించేందుకు యూఎస్ హోమ్‌ల్యాండ్ అనే సెక్యూరిటీ ఏజెన్సీ సంస్థ పూర్తి బాధ్యతలు తీసుకున్నట్లుగా సమాచారం.

## అందాల పోటీలు ఎవరి కడుపు నింపుతాయ్



హైదరాబాద్, మే 26 (తీన్మార్ న్యూస్): అందాల పోటీలు ఎవరి కడుపు నింపుతాయంటూ మాజీ మంత్రి హరీష్ రావు ఫైర్ అయ్యారు. విత్తనాలు, చేపపిల్లలు పంపిణీ చేయడానికి ప్రభుత్వం దగ్గర పైసల్లేవ్ కానీ అందాల పోటీల కోసం రూ.200 కోట్లు ఖర్చు చేస్తోందని అన్నారు. అందాల పోటీలతో వచ్చే ప్రయోజనం ఏమిటో సీఎం చెప్పాలని అన్నారు. చేపపిల్లలకు తిప్పికొడితే రూ.100 కోట్లు అవుతాయన్నారు. రైతు బంధు ఇవ్వమన్నా, రుణమాఫీ చేయాలన్నా పైసల్లేవు అంటున్నాడని కానీ ఫోర్త్ సిటీ అంటూ రూ.4వేల కోట్లు ఖర్చు చేస్తున్నాడని మండిపడ్డారు. కమీషన్ల కోసం, ఢిల్లీకి కప్పం కట్టడానికి లక్ష కోట్లు వస్తున్నాయని అన్నారు. రేవంత్ వేల కోట్లు టెండర్లు పిలుస్తున్నారని ఆ వేల కోట్లు ఎవరి జేబులు నింపుతాయని ప్రశ్నించారు.

# జూన్ 15 నుండి 30 వరకు ధర్తీ ఆభా అభియాన్ క్యాంపులు

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



ములుగు జిల్లా, మే 26 (తీన్మార్ న్యూస్): జూన్ 15 నుండి 30 వరకు ధర్తీ ఆభా అభియాన్ క్యాంపులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో ధర్తీ ఆభా అభియాన్ కార్యక్రమం పై జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 15 నుండి 30 వరకు ధర్తీ ఆభా అభియాన్ క్యాంపులను ప్రతి గ్రామంలో నిర్వహించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఈ క్యాంపులలో ఆధార్ కార్డు, రేషన్ కార్డ్ ఆయుష్మాన్ భారత్ కార్డ్ పీఎం జే ఏ వై, క్యాస్ట్ సర్టిఫికెట్, డొమెసియల్ సర్టిఫికెట్, కిసాన్ క్రెడిట్ కార్డ్ కే సి సి, పి యం కిసాన్, జన్ ధాన్ అకౌంట్, ఇన్సూరెన్స్ కవరేజ్ పి ఎం జె జె బి వై/ పీఎం ఎస్బిఐ, సోషల్ సెక్యూరిటీ ఓల్డ్ ఏజ్ పెన్షన్, విడో పెన్షన్, దివ్యాన్ పెన్షన్, ఎంప్లాయిమెంట్ అండ్ లివింగ్ హెూల్ స్కీమ్ తదితర స్కీములకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించాలని సూచించారు. ప్రతి గ్రామంలోని గిరిజన ప్రజలు ఇట్టి సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



ములుగు జిల్లా, మే 26 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. జూన్ 2న కలెక్టరేట్ ఆవరణంలో జరిగే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుక సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అట్టహాసంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ వర్గాల వారి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా సమగ్ర వివరాలతో జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు. వేడుకల సందర్భంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్కో అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 40 ఫిర్యాదులు



ములుగు జిల్లా, మే 26 (తీన్మార్ న్యూస్): ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 40 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.

కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో 40 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 13, గృహ నిర్మాణ శాఖకు 15, పెన్షన్ 02, ఉపాధి కల్పనకు 01, ఇతర శాఖలకు సంబంధించినవి 09 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# లైసెన్స్ డ్ సర్వేయర్ల శిక్షణను పరిశీలించిన కలెక్టర్



మహబూబాబాద్ జిల్లా, మే 26 (తీన్మార్ న్యూస్): సోమవారం నుండి జిల్లాలో ప్రారంభం అయిన లైసెన్స్ డ్ సర్వేయర్ల శిక్షణ కార్యక్రమం, అనంతరం రోడ్డు లోని తెలంగాణ మోడల్ స్కూల్లో జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీరబ్రహ్మచారి, ఏడి ఎస్ఎల్ఆర్ నరసింహమూర్తి, తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం-2025, ను పక్కగా అమలు చేయడానికి ఇప్పటికే ఎంపికైన జిల్లాలోని ( 390 ) మీసేవ ద్వారా ట్రైనింగ్ చేసి లైసెన్స్ లు పొందుటకు ఈరోజు మొదటి విడతగా (203) మందికి

ఈ రోజు నుండి జూలై 26, వరకు (50) రోజులు పాటు ఉదయం:9గంటల నుండి సాయంత్రం:5 గంటల వరకు రెండు సెక్షన్స్ గా చేసి థీరి, ప్లాటింగ్ కు ఒకసెక్షన్, క్షేత్ర స్థాయి సర్వే, ప్లాటింగ్కు ఒక సెక్షన్ కింద తరగతులు, నిర్వహించి వారికి శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని, శిక్షణా కార్యక్రమంకు హాజరైన సర్వేయార్లుకు సర్వే మెటీరియల్ అందచేశారు.



# గుంతలమయంగా మారిన మూలమల్ల రహదారి

## వాన కాలం వచ్చిందంటే.... బురద నీటిలో ప్రయాణాలు

## ఇబ్బందులకు గురవుతున్న ద్విచక్ర వాహనదారులు

## పట్టించుకోని ప్రజా ప్రతినిధులు, అధికారులు




ఆత్మకూర్ మే 26 తీన్మార్ న్యూస్:- మక్తల్ నియోజకవర్గంలో పలు ఆర్అండ్ బి రహదారులు అధ్వానంగా తయారయ్యాయి. ఏళ్లుగా మరమ్మత్తులు చేపట్టకపోవడంతో రాకపోకలు కష్టంగా మారింది. అసలే వర్షాకాలం చినుకు పడితే రోడ్లన్ని సముద్రాన్ని తలపించేలా అధ్వానంగా తయారవుతున్నాయి. దీంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. నిత్యం వందల సంఖ్యలో వాహనాలతో రద్దీగా ఉండే ప్రధాన ఆర్అండ్బీ రహదారులు సైతం దెబ్బతిని గోతులుగా మారినా పట్టించుకునే నాథుడే కరువయ్యారు.వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం మూలమల గ్రామం మీదుగా నిత్యం వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు కొనసాగుతున్నాయి. ఇటీవల కురుస్తున్న వర్షాలకు రహదారి పై వర్షపు నీరు ఆగి గుంతలమయంగా మారడంతో ప్రమా దకరంగా మారింది. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు గుంతలమయంగా మారిన రోడ్డుతో ప్రమాదాలకు గురవుతున్నారు. కాలువ సమీపంలో ఉన్న రహదారి మధ్యలో వర్షపు నీళ్లు ఆగి బురదగా మారి గుంతలమయంగా మారడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి వర్షపు నీరు ఆగకుండా రహదారి మరమ్మతులు చేయాలని వాహనాదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# సరస్వతీ పుష్కరాల్లో పాల్గొన్న ఎంపీ గడ్డం వంశీకృష్ణ, మినిస్టర్ సీతక్క






కాళేశ్వరం, మే 26 (తీన్మార్ న్యూస్): కాళేశ్వరంలో 11 వ రోజు జరుగుతున్న పుష్కరాల్లో భాగంగా మంత్రి సీతక్క స్థానిక నాయకులు కార్యకర్తలతో కలిసి పుష్కర స్నానం ఆచరించిన పెద్దపల్లి ఎంపీ వంశీ కృష్ణ. త్రివేణి సంఘంలో పుణ్య స్థానం ఆచరించి సరస్వతీ మాతకు ప్రత్యేక పూజలు చేసిన ఎంపీ, తర్వాత కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకుని సరస్వతి హారతిలో పాల్గొన్న ఎంపీ గడ్డం వంశీకృష్ణ, మంత్రి సీతక్క.

**వంశీ సార్ కామెంట్స్**

ఈరోజు మంత్రి సీతక్క గారితో పుష్కర స్నానం ఆచరించడం చాలా ఆనందంగా ఉంది10 రోజులనుండి ఇక్కడ సరస్వతీ పుష్కరాలు నిర్వహిస్తున్నారు ఈ సరస్వతి పుష్కరాలు నాకు కొంచెం బాధ కలిగించాయికాలేశ్వరం పుష్కరాలు నాకు చాలా నేర్పించాయి నేటి సమాజంలో కులాన్ని బట్టి ఎలా వ్యవహరించాలో నేర్చుకుంటున్నట్లు తెలుస్తోంది. కులాన్ని బట్టి విలువ ఇవ్వడం చాలా బాదేస్తుంది. సరస్వతీ పుష్కరాల్లో నాకు అండగా ఉండి నా వెంట ఉన్న అన్ని కుల సంఘాలకు కృతజ్ఞతలు రాజ్యాంగంలో కల్పించిన హక్కుల గురించి నా వెన్నంటి ఉండి అధికారులను,ప్రశ్నించారుకులం కంటే డబ్బు చాలా గొప్పది అని ఈ పుష్కరాల వల్ల తెలుసుకున్నాను. రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 14 అందరికీ సమానత్వం కల్పించింది పుష్కరాల్లో పాల్గొన్న భక్తులు అందరూ తాము కోరుకున్నది నెరవేరాలని ఆ దైవాన్ని కోరుకుంటున్నాను

# తల్లిదండ్రులను నిలువు దోపిడీ చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలు

**ప్రైవేట్ పాఠశాల ఫీజులు నియంత్రించాలి తాసిల్దార్ అమర్నాథ్ కృష్ణ వినతి**



నారాయణ పేట్, మే 26 (తీన్మార్ న్యూస్): నారాయణ పేట్ పట్టణంలో నిర్వహిస్తున్న ప్రైవేటు పాఠశాలలలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు. పాఠశాలలోనే పాఠ్యపుస్తకాలు, స్కూల్ డ్రెస్సులు అమ్ముతూ విద్యార్థుల తల్లిదండ్రులను నిలువు దోపిడీ చేస్తున్నారు, కొన్ని పాఠశాలలో నిబంధనలకు విరుద్ధంగా ప్లేగ్రౌండ్ లేకుండా ఫస్ట్ ఫ్లోర్ పై నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న పాఠశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అలాగే ఫీజులను నియంత్రించి, నిరుపేదలకు 25% ఉచిత విద్య అందించేలా ప్రైవేట్ పాఠశాలల యా జమాన్యాలను ఒప్పించాలని లేనియెడల ఆందోళన కార్యక్ర మాలు నిర్వహిస్తాం అని బీసీ జాగ్రత్త సేన ఆధ్వర్యంలో నారాయణపేట మండల తాసిల్దార్ అమర్నాథ్ కృష్ణ వినతిపత్రం అందజేసిన బిసి సేన నాయకులు ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా అధ్యక్షులు ఎడ్ల కుర్మయ్య, అసెంబ్లీ అధ్యక్షులు బొడ్డు గణేష్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి గూని అశోక్ యాదవ్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబాబాద్ జిల్లా, మే 26 (తీన్మార్ న్యూస్): ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో సంబంధిత విభాగాల వారితో సమన్వయ పరుస్తూ దరఖాస్తుదారులకు దిశ నిర్దేశం చేసి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ విధంగా వివిధ శాఖల కు చెందిన ( 122 ) మొత్తం దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. జిల్లాలో ధాన్యం కొనుగోల్లు రవాణా తదితర అంశాలపై ప్రత్యేక అధికారులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం పథకాలపై సమీక్ష నిర్వహించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, సిపిఓ సుబ్బారావు, డిఏఓ విజయనిర్మల, హార్టికల్చర్ అధికారి మరియన్న, గ్రౌండ్ వాటర్ డిడి సురేష్, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, వెల్ఫేర్ అధికారిని ధనమ్మ, మత్స్య శాఖాధికారి వీరన్న, మైనార్టీ వెల్ఫేర్ అధికారి శ్రీనివాస్, డిపిఓ హరిప్రసాద్,జిల్లా అధికారులు, వివిధ మండలాల డిప్యూటీ తహసీల్దార్లు,తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన 12 రోజుల పాటు నిర్వహించిన హెూమాలు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మే 26 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రజల సంపద, ఆరోగ్యం, వృద్ధి, పాడిపంటల శుభఫలితాల కోసం 12 రోజుల పాటు వైభవంగా నిర్వహించిన హెూమాలు నేడు పూర్ణాహుతితో ముగిశాయి. సోమవారం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో జరిగిన ఈ మహా పర్వదినంలో రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, డైరెక్టర్ వెంకటరావు, ఈఓ మహేష్ పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ 12 హెూమాలు ప్రజల ఆర్థిక, శారీరక శ్రేయస్సు మరియు వ్యవసాయోత్పత్తి అభివృద్ధికి శుభపరిణామాలు కలగాలని ఆకాంక్షతో నిర్వహించినట్లు ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ తెలిపారు. వేదపండితులు శాస్త్రోక్తంగా పూర్ణాహుతి సందర్భంగా శాంతి, ఐశ్వర్యం, సమృద్ధిని కోరుతూ విశేష పూజలు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు చేశారు.

# జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందించిన కాంగ్రెస్ నాయకులు



కాటారం, మే 26 (తీన్మార్ న్యూస్): సోమవారం కాటారం ట్రైబల్ వెల్ఫేర్ లో గత నెల రోజులుగా నిర్వహిస్తున్న, అథ్లెటిక్ శిబిరం, ఈరోజు జిల్లా స్థాయి జూనియర్, సబ్ జూనియర్, అథ్లెటిక్, క్రీడలకు ఎంపికైన విద్యార్థులకు ఐటి పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు వారికి, కాటారం మాజీ ఉప సర్పంచ్ నాయిని శ్రీనివాస్ ఆధ్వర్యంలో, క్రీడాకారులకు పులిహెూర, వాటర్ బాటిల్స్, పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి క్రీడాకారుడు, మంచి ప్రతిభ కనబరిచి, మీ తల్లిదండ్రులకు మరియు జిల్లాతో పాటు మంత్రికి పేరు తీసుకురావాలని కోరుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు మాజీ ఎంపీపీ సమ్మయ్య మిషన్ రాజయ్య పున్నమి రమేష్ గంట దేవదాసు మద్ది సంపత్ లు.



# ఎమ్మెల్యే కెటిఆర్ కార్యాలయంలో సిఎం ఫోటో పెట్టే యత్నం

## సిరిసిల్లలో కాంగ్రెస్, బిఆర్ఎస్ బాహాబాహీ

**రాజన్నసిరిసిల్ల, మే 26 :** రాజన్న సిరిసిల్ల జిల్లాలో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. సిరిసిల్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అయిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ క్యాంపు కార్యాలయం వద్ద కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య ఘర్షణ తలెత్తింది. సీఎం రేవంత్ రెడ్డి ఫోటోను క్యాంపు కార్యాలయంలో పెట్టేందుకు ప్రయత్నించిన కాంగ్రెస్ కార్యకర్తలను, బీఆర్ఎస్ నేతలు అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో రెండు పార్టీల కార్యకర్తల మధ్య తోపులాట, పరస్పర దాడులు చోటు- చేసుకున్నాయి. కొందరికి గాయాలు కూడా అయ్యాయి. ఉద్రిక్త పరిస్థితుల మధ్య వెంటనే స్పందించిన పోలీసులు లాఠీఛార్జ్ చేశారు. అనంతరం కాంగ్రెస్ శ్రేణులను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. ఘటన సమయంలో బీఆర్ఎస్ శ్రేణులు సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేయగా, కాంగ్రెస్ కార్యకర్తలు కేటీఆర్ డౌన్ డౌన్ అంటూ ఎదురుపడ్డారు. ఇదంతా ఒక్కసారిగా జరిగిపోయి ఆ ప్రాంతంలో టెన్షన్ వాతావరణాన్ని సృష్టించింది. ఇటీవలి కాలంలో ప్రోటోకాల్ అంశం మీద బీఆర్ఎస్ నేతలు నిరసన వ్యక్తం చేస్తూ వస్తున్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే ఫోటో లేకపోవడాన్ని వారు తప్పుపడుతున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ శ్రేణులు కేటీ-ఆర్ క్యాంపు కార్యాలయంలో సీఎం ఫోటో పెట్టాలని పట్టు- పట్టడంతో ఈ ఘటన తలెత్తింది. ప్రస్తుతం కేటీ-ఆర్ క్యాంపు కార్యాలయం వద్ద పోలీసులు భారీగా మోహరించారు. మళ్లీ ఇలాంటి ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటు-న్నారు.

# మంత్రి పదవి ఇస్తానంటే బిజెపిలోకి జంప్

## కూతురు కావ్యతో సహా కడియం దూకేస్తారు

## మాజీమంత్రి తాటికొండ రాజయ్య వ్యాఖ్య

**జనగామ,మే 26 :** కేంద్ర మంత్రి పదవి వస్తుందంటే వెన్నుపోటు పొడిచే అలవాటు ఉన్న కడియం శ్రీహరి తన కూతురు కావ్యతో సహా ఆయన మళ్లీ కాంగ్రెస్ వెన్నుపోటు పొడిచి బీజేపీలో చేరడం ఖాయమని స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ఆరోపించారు. లింగాల గణపురం లో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓ పక్క అప్పు పుట్టడం లేదని, తనను చెప్పులు ఎత్తుకెళ్లే దొంగలా కేంద్రం చూస్తోందని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటిస్తుంటే.. ఇక్కడ కడియం శ్రీహరి మాత్రం నియోజకవర్గానికి రూ.కోట్లాది తీసుకొచ్చి అభివృద్ధి చేస్తున్నానని కల్లబొల్లి కబుర్లు చెబుతున్నారన్నారు. రాజకీయంగా భిక్ష పెట్టిన ఎన్‌టీ-ఆర్‌ను వెన్నుపోటు- పొడిచి చంద్రబాబు చంకన చేరాడని, ఆ సమయంలో రామారావుపై చెప్పులు విసిరిన ఘనుడు కడియం అని అన్నారు.ఆ తర్వాత మంత్రి పదవులు ఇచ్చిన చంద్రబాబును కాదని ద్రోహం చేసి బీఆర్ఎస్లో చేరాడని పేర్కొన్నారు. ఇక్కడ కూడా కేసీఆర్ ఎంపీగా, ఎమ్మెల్సీగా, డిప్యూటీ- సీఎంగా కూతురుకు ఎంపీ టికెట్ ఇచ్చిన తర్వాత కాంగ్రెస్కు రూ. 200 కోట్లకు అమ్ముడుపోయి కేసీఆర్‌కు కడియం ద్రోహం చేశాడని మండిపడ్డారు.

# క్రిమినల్‌ను పట్టుకోవడానికి వెళ్లి మృత్యువాత

## కానిస్టేబుల్‌పై దుండగుల కాల్పులు

**న్యూఢిల్లీ,మే26 :** ఘాజీయాబాద్‌లో వాంటెడ్ క్రిమినల్‌ను పట్టుకోడానికి వెళ్లిన నోయిడా పోలీసు బృందంపై నేరస్థుడి సహచరులు కాల్పులు జరుపగా ఓ 28 ఏళ్ల కానిస్టేబుల్ చనిపోయాడు. మసూరి ప్రాంతంలోని నహల్ గ్రామంలో ఆదివారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. నోయిడాలోని ఓ దోపిడి కేసులో ఖదీర్ కావలసిన నేరస్థుడు. అతడిని పట్టుకోడానికి పోలీస్ బృందం వెళ్లినప్పుడు ఈ ఘటన జరిగింది. తలకు తుపాకీ గాయం కావడంతో కానిస్టేబుల్ సౌరభ్ కుమార్ దేశ్‌వాల్‌ను యశోద ఆసుపత్రికి తరలించగా, ఆయన అప్పటికే చనిపోయాడని డాక్టర్లు తెలిపారు. కానిస్టేబుల్ మృతి పోలీస్ శాఖకు తీరని లోటని గౌతం బుద్ధా నగర్ కమిషనరేట్ ప్రతినిధి తెలిపారు. ఈ ఘటనలో సబ్‌ఇన్‌స్పెక్టర్లు సచిన్ రాథి, ఉదిత్ సింగ్, సుమిత్, నిఖిల్ కూడా గాయపడ్డారు. ఇదిలావుండగా గౌతం బుద్ధ నగర్ కమిషనర్ లక్ష్మి సింగ్ తన జీతం నుంచి లక్ష రూపాయలను దేశ్‌వాల్ కుటు-ంబసభ్యులకు ప్రకటించారు. అంతేకాక జిల్లాలోని ప్రతి పోలీస్ తన జీతం నుంచి కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తారని కూడా తెలిపారు. కాగా గందరగోళం పరిస్థితిలో ఖదీర్ తప్పించుకున్నాడు, అయితే అతడిని తర్వాత మళ్లీ పట్టు-కున్నారు. ఇప్పుడు కస్టడీలోనే ఉన్నాడు. అతడిపై 16 క్రిమినల్ కేసులు ఉన్నాయి. పోలీసులపై దాడిచేసిన ఖదీర్ సోదరుడు ఆదిల్, ఇంకా దాడిలో పాల్గొన్న ఇతరుల కోసం పోలీసులు వెతుకుతున్నారు.

# గిఫ్ట్ డీడ్ కోసం లక్ష లంచం డిమాండ్

## ఎసిబికిచిక్కిన ఖమ్మం రూరల్ సబ్‌రిజిస్ట్రార్

**ఖమ్మం, మే 26:** ఓ రైతు నుంచి రూ. 30 వేలు లంచం తీసుకుంటుండగా ఖమ్మం రూరల్ సబ్‌రిజిస్ట్రార్ అరుణ సోమవారం ఎసిబి వలలో చిక్కుకున్నారు. వివరాల్లోకి వెళ్తే..ఖమ్మం నగరానికి చెందిన ఓ వ్యక్తికి ఖమ్మం రూరల్ మండలం, తల్లంపాడులో రెండువేల గజాల స్థలం ఉంది. దీనిని తన కుమారుడి పేరుపై గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేసేందుకు సబ్‌రిజిస్ట్రార్‌ను అడగగా రూ.లక్ష వరకు డిమాండ్ చేశారు ఆ డబ్బులను ఇచ్చేందుకు నిరాకరించిన బాధితుడు ఎసిబికి ఫిర్యాదు చేశాడు. ఈ నేపథ్యంలో ఎసిబి అధికారులు ట్రాప్ చేసి సబ్‌రిజిస్ట్రార్‌కు సంబంధించిన డాక్యుమెంట్ రైటర్ పుచ్చకాయల వెంకటేశ్వరరావుకు ముందుగా రూ. 30 వేలు ఇస్తుండగా దాడి చేసి పట్టుకున్నారు. అనంతరం తీసుకున్న డబ్బులను సబ్‌రిజిస్ట్రార్‌కు కార్యాలయంలో అందిస్తుండగా వారిద్దర్నీ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు.

# వర్షాకాలం నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



హనుమకొండ జిల్లా, మే 26 (తీన్మార్ న్యూస్): రానున్న వర్షాకాలం నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ శాఖల అధికారులతో వరద ముప్పు నివారణకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో రెవెన్యూ, మున్సిపల్, వైద్య ఆరోగ్య, విద్యుత్, పోలీస్, అగ్నిమాపక, వ్యవసాయ, ఆర్ అండ్ బి, తదితర శాఖల అధికారులు రానున్న వర్షాకాలంలో ఆయా శాఖల తరఫున తీసుకుంటున్న చర్యల గురించి జిల్లా కలెక్టర్ కు వివరించారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ రానున్న వర్షాకాలం నేపథ్యంలో ముంపు ప్రాంతాలను అధికారులు ముందస్తుగా గుర్తించాలని సూచించారు. ముంపు ప్రాంతాల్లో తీసుకోవలసిన చర్యలకు సిద్ధంగా ఉండాలన్నారు. రోడ్లు తెగిపోయే ప్రాంతాలను ఆ శాఖ అధికారులు ముందస్తుగానే గుర్తించాలన్నారు. గ్రామీణ, అర్బన్ ప్రాంతాలలో వర్షపు నీరు కారణంగా రాకపోకలకు ఇబ్బందికరంగా మారే ప్రాంతాలను గుర్తించాలన్నారు. చెరువులు, వాగుల స్థితిని ఎప్పటికప్పుడు శాఖ అధికారులు గుర్తించి చర్యలు చేపట్టాలన్నారు. వాగులు పారే ప్రాంతాలను అధికారులు గుర్తించాలని, వాటిని సంబంధిత మండలాల తహసీల్దారులు పర్యవేక్షించాలన్నారు. చెరువుల కట్టలు బలోపేతంగా ఉండేటట్టు ఆ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఎస్డిఆర్ఎఫ్ సిబ్బంది సిద్ధంగా ఉండాలన్నారు. వర్షాకాలంలో విద్యుత్ సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే వాటిని గుర్తించి పునరుద్ధరణ చర్యలు తీసుకునే విధంగా పరికరాలను అందుబాటులో ఉంచాలన్నారు. అగ్నిమాపక శాఖ అధికారులు విపత్తు నిర్వహణ సంబంధించిన ఉపకారణాలను సిద్ధంగా ఉంచాలని, బోట్స్, లైఫ్ జాకెట్స్, ది వాటరింగ్ పంపు సిద్ధంగా ఉంచాలన్నారు. శిథిలావస్థకు చేరిన పాత భవనాలను అధికారులు ముందస్తుగా గుర్తించాలన్నారు. తగిన సిబ్బందిని సిద్ధంగా ఉంచాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సరిపోను మందులు నిల్వలు ఉంచాలని పేర్కొన్నారు. వ్యాధులు ప్రభలే అవకాశాలున్నచోట్ల వైద్య శిబిరాలు నిర్వహించేలా సిద్ధంగా ఉండాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ వర్షాల నేపథ్యంలో గ్రేటర్ వరంగల్ పరిధిలో అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లో కంట్రోల్ రూమ్ను ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో డిసిపి సలీమా, ఇన్చార్జి కలెక్టర్ వై వి గణేష్, మేన శ్రీను, సిపిఓ సత్యనారాయణరెడ్డి, డీఏవో రవీందర్ సింగ్, డిపిఓ లక్ష్మి రమా కాంత్, డిఎంహెచ్ఓ అప్పయ్య, ఆర్డిఓ కే నారాయణ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిటీ స్కాన్ ఇన్స్టాల్‌కి TSIMDC నుండి గ్రీన్ సిగ్నల్

## పాత మిషన్ ని తొలిగించేందుకు బయో మెడికల్ ఇంజనీరింగ్ కమిటీ ఆమోదం

## ఈరోజు నుండి పాత మిషన్ తొలగింపు ప్రక్రియ : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా, మే 26 (తీన్మార్ న్యూస్): మరో 15 రోజుల్లో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లో కొత్త సిటీ స్కాన్ ఇన్స్టాల్ ప్రక్రియ పూర్తి అవుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. %జు=దీ×యా% కంపెనీ కీ సంబందించిన కొత్త సిటీ స్కాన్ మంజూరు అయినప్పటికీ పాత స్కాన్ మిషన్ ఎలా పడితే అలా తొలగించి పక్కన పెట్టడం వల్ల ఆసుపత్రి లో ఉన్న వారికీ రెడీయేషన్ ఇబ్బందులు ఎదురవుతాయని ఇన్నిరోజులు కొత్త మిషన్ ని ఇన్స్టాల్ చేయలేదన్నారు. బయోమెడికల్ ఇంజనీరింగ్ కమిటీ ఆసుపత్రి ని సందర్శించి.. కొత్త మిషన్ ఏర్పాటు కి సంబందించిన అంశాలను పరిశీలించి పాత మిషన్ ను జాగ్రత్తగా ఎలాంటి రెడీయేషన్ ఇబ్బందులు తలేత్తకుండ తొలగించాలని %యావీ×ణజ% కి రిపోర్ట్ ఇచ్చిన అనంతరం.. గత వారం పాత మిషన్ తొలిగించి కొత్త ది ఇన్స్టాల్ చేసేందుకు అనుమతి లభించిందని ఈ ప్రక్రియ ఈరోజు నుండే మొదలు అవుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రక్రియ పూర్తి అవ్వడానికి 15 రోజులు పడుతుందని ఆ తర్వాత నిరుపేద రోగులకు సిటీ స్కాన్ సేవలు అందుబాటులో వస్తాయని కలెక్టర్ ఆ ప్రకటన లో పేర్కొన్నారు

# ఇంటర్మీడియట్ ఎత్తివేత నిర్ణయాన్ని మానుకోవాలి

## మంత్రి శ్రీధర్ బాబుకు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు వినతి

## వెంటనే కలెక్టర్ ను ఆదేశించిన మంత్రి శ్రీధర్ బాబు



కాటారం, మే 26 (తీన్మార్ న్యూస్): భారత విద్యార్థి సమైక్య ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈరోజు మలహర్రావు మండల్ కొయ్యూరులో మంత్రి శ్రీధర్ బాబు రావడంతో దామరకుంట బాలికల కళాశాల ఎత్తివేత నిర్ణయాన్ని మానుకోవాలని వినతిపత్రం ఇవ్వడంతో వెంటనే విద్యార్థులలో పక్షాన ఆలోచించి మంత్రి శ్రీధర్ బాబు కలెక్టర్కు ఆదేశించడం జరిగింది విద్యార్థి సంఘ నాయకులు ఇలాంటి సమస్యలను తన దృష్టికి తీసుకెళ్తే పరిష్కరించుదామని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమాల్లో కాటారం డివిజన్ అధ్యక్షులు బొడ్డు సాగర్ ఉపాధ్యక్షులు తరుణ్ మండల అధ్యక్షులు సాగర్ తదితరులు పాల్గొన్నారు

# లైసెన్స్ సర్వేయర్ల శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

## భూ భారతిలో సర్వేయర్ల పాత్ర ఎంతో కీలకం

## లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ కార్యక్రమం ప్రారంభం

## శిక్షణ కోసం (225) మంది దరఖాస్తు

## 50 రోజుల పాటు సర్వేయర్ ల శిక్షణ కార్యక్రమం

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్



జనగామ జిల్లా, మే 26 (తీన్మార్ న్యూస్): పౌరుల భూ సంబంధిత సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూ భారతి భూమి హక్కుల రికార్డు చట్టం - 2025ను అమల్లోకి తీసుకొచ్చినట్లు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ పేర్కొన్నారు. సోమవారం, జిల్లాలోని యశ్వంతాపూర్ పరిధిలో గల క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో లైసెన్సు సర్వేయర్ ల శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరై, శిక్షణ మెటీరియల్ ను సర్వేయర్ లకు అందించి, శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాట్లాడుతూ లైసెన్సు సర్వేయర్ లుగా శిక్షణ పొందేందుకు గాను ఐటిఐ, సివిల్ ఇంజనీరింగ్ చేసిన జిల్లాకు చెందిన (225) మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారని, వీరందరికీ అనుభవజ్ఞులైన వారిచే సర్వే శిక్షణను 50 రోజుల పాటు అందిస్తారని, ఈ లైసెన్స్ సర్వేయర్లకు భూమి హద్దులు, రెవెన్యూ చట్టాలు, హక్కులు, తదితర అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇస్తారని తెలిపారు. భూముల లావాదేవీలు జరిగినప్పుడు సర్వే చేసి, హద్దులను నక్షాలో పొందుపరిచిన తర్వాత రిజిస్ట్రేషన్లు జరుగుతాయని, దీంతో తగాదాలకు చోటు ఉండదని వివరించారు. సర్వేయర్ లు శ్రద్ధగా ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని రైతులకు, ప్రజలకు న్యాయం చేయాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన వారికి పరీక్ష పెట్టి, అందులో ఉత్తీర్ణత సాధించిన వారికి ధ్రువీకరణ పత్రం ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భూములు, సర్వే ఏడీ మన్యంకొండ, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఆర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్



జనగామ జిల్లా, మే 26 (తీన్మార్ న్యూస్): సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో భాగంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ ఆర్జీదారుల సమస్యల గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా (85) ఆర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో ఫిర్యాదుదారుల నుంచి వచ్చిన వివిధ సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు సూచించారు. అదే విధంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికై అన్ని మండలాల సంబంధిత తహసీల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తగిన చర్యలకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వచ్చిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని, వాటిని పెండింగ్ లో లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. పట్టణంలోని ఐదో వార్డు ఇందిరమ్మ కాలనీకి చెందిన గణపురం మౌనిక, తన ఇంటి పక్కన సర్వీసు రోడ్డు కోసం వదిలిన ప్రభుత్వ స్థలాన్ని కొందరు కబ్జా చేశారని, 28/1 నంబర్ తో ఓ మరణించిన మహిళ పేరుతో నకిలీ పట్టా సృష్టించారని, అంతటితో ఆగకుండా తమ ఇంటిని కూడా కబ్జా చేయాలని చూస్తున్నారని, వారి స్థలం అని చెప్తూ ఇల్లు వదిలిపోవాలని బెదిరిస్తున్నారని, సదరు కబ్జా స్థలంపై సమగ్ర విచారణ చేపట్టి, వారి నుంచి రక్షణ కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. బచ్చన్నపేట మండలం, సాల్వాపూర్ గ్రామానికి చెందిన జయంతి, అంజలి, అనిత, కమలమ్మ, నవనీత, లక్ష్మీ, కవితలు గృహ నిర్మాణ శాఖకు సంబంధించి తమ గ్రామం పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక అయిందని, ఇందులో భాగంగా తమకు ఇళ్లు మంజూరు కాగా కొందరు బేస్మెంట్ స్థాయి వరకు కట్టుకున్నారని, కానీ ఇప్పుడు వారి లొకేషన్ రావడం లేదని, బేస్మెంట్ కట్టి రెండు నెలలు గడుస్తున్నందున లొకేషన్ రానందున పని జరగడం లేదని, కావున ఈ సమస్యను పరిష్కరించాలని విన్నవిస్తూ దరఖాస్తు చేసియున్నారు. కొడకండ్ల మండలం, నీలిబండ తండా గ్రామానికి చెందిన గుగులోతు భీకి, తన 6 ఎకరాల 24 గుంటల భూమిని తన పెద్ద కుమారుడు అక్రమంగా పట్టా చేయించుకొని, ఇబ్బందులు పెడుతున్నాడని, ఆ భూమి మొత్తం రద్దు చేసి, తన పేరు మీదకు పట్టా చేయగలరని మనవి చేస్తూ ఆర్జీ ద్వారా కోరారు. బచ్చన్నపేట మండలం, బచ్చన్నపేట గ్రామానికి చెందిన బంజరు మల్లయ్య, తన ఒక ఎకరం 26 గుంటల భూమి, అలాగే 18 గుంటల భూమి నిషేధిత జాబితాలో పడిందని, కనుక ఆ జాబితా నుంచి తొలగించి, తన కుమారుల పేరు మీద గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు అనుమతి ఇప్పించుట గురించి అర్జీ చేశారు. జనగామ మండలం, పసరమడ్ల గ్రామానికి చెందిన కొంగరి రమ, గత 40 ఏళ్లుగా సొంత గ్రామంలో నివాసం ఉంటున్నానని, తనకు 80 గజాల స్థలం ఉందని, ఎటువంటి భూములు, ఇల్లు, ఆస్తులు గాని లేదని, ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇల్లు మంజూరు చేయుట కోరుతూ వినతిపత్రం సమర్పించనైనది. ప్రజావాణి అనంతరం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ ఆయా శాఖల జిల్లా అధికారులందరితో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) మాట్లాడుతూ జిల్లాలో రాజీవ్ యువ వికాసం పథకం కింద వచ్చిన దరఖాస్తులను బీసీ, ఎస్సీ, ఎస్టీ కులాల్లోని ఉప కులాల వారీగా పారదర్శకంగా యువ వికాసం యూనిట్లకు అర్హుల ఎంపిక ప్రక్రియ నిర్ణీత గడువులోగా నిశితంగా పరిశీలించి, త్వరగా పూర్తిచేయాలని, అధికారులు సమష్టిగా పని చేసి, అర్హులందరికీ పథకం అమలయ్యేలా చూడాలని ఆదేశించారు. అదే విధంగా ప్రభుత్వ నియమ నిబంధనలను అనుసరిస్తూ నిరుపేదలకు ప్రథమ ప్రాధాన్యత కల్పిస్తూ ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు జరగాలని, పేదలకు మాత్రమే పథకం అందే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ ప్రజావాణిలో ప్రత్యేక ఉప కలెక్టర్ లు సుహాసిని, హనుమాన్ నాయక్, డీఆర్‌డీఓ వసంత, డీపీవో స్వరూప, డీఏఓ రామారావు నాయక్, గృహ నిర్మాణ శాఖ అధికారి మాతృ నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోళ్లు మిథ్య!

తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల కురిసిన అకాల వర్షానికి పలుచోట్ల ధాన్యం తడిసి ముద్దయింది. అనేక ప్రాంతాల్లో కల్లాల్లో ఆరబోసిన ధాన్యం కుప్పలు పూర్తిగా తడిసిపోయాయి. ధాన్యం కొనుగోళ్లలో ఆలస్యం కారణంగా తడిసి ముద్దవ్వడంతో ఇప్పుడు కొనుగోళ్లకు మళ్లీ ఆందోళన చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. ఏటా ఇదే పరిస్థితి ఉంటోంది. శాశ్వతంగా ధాన్యం సేకరించే విధానం అమలుకావడం లేదు. పండించిన పంటలు అమ్ముకోవడం కూడా గగనంగా మారుతోంది.ప్రభుత్వాలు నతుల చెప్పడమే తప్ప రైతులకు అండగా నిలవడం లేదు. ఇక మద్దతు ధరల మాట సరేసరి. ఇదే అదనుగా దళారుల మోసాలకు రైతులు చిత్తవు తున్నారు. పండించిన పంటలను మద్దతు ధరలకు గ్యారెంటీగా కొనుగోలు చేస్తారన్న గ్యారెంటీ లేదు. సీజన్ వచ్చి దాదాపు నెల రోజులుకావస్తున్నా కొనుగోళ్ల పంచాయితీ జరుగుతోందే తప్ప ధాన్య కాంటాల కెక్కడం లేద. రకరకాల కారణాలతో కొర్రీలుపెడుతున్న మార్కెట్ అధికారులు, తడిసిన ధాన్యం వైపు చూడడం లేదు. కనీసం ధాన్యం తేమగా ఉన్నా తీసుకోవడం లేదు. వాతావరణంలో మార్పులతో ధాన్యం తేమ ఎక్కుతోంది. పొడి ధాన్యం కోసం ఆరబోస్తే తడిసిపోయింది. పలుచోట్ల ధాన్యం కొట్టుకు పోయి. నానా రకాలుగా తంటాలు పడుతున్నరైతులను ఆదుకునేలా కార్యాచరణ చేయకుండా నేతలు రాజకీయాలు చేస్తున్నారు. కొనుగోళ్లలో ఆలస్యం చేస్తున్న అధికారుల నిర్లక్ష్యం వల్లే తమ ధాన్యం తడిసిపోయిందని వారు ఆరోపిస్తున్నారు.దీనికితోడు రుతుపవనాలు ముందే పలకరించడంతో వాతావరణం చల్లబడింది. ధాన్యంలో తేమకు కారణం అవుతోంది. అక్కడక్కడా వర్షాలు కూడా ధాన్యం తడవడానికి కారణమయ్యింది. దీనికితోడు సకాలంలో ధాన్యం కొనుగోలు చేయడం లేదు. అందువల్లే ఈ దుస్థితి ఏర్పడింది. తమకు న్యాయం చేయాలంటూ రోడ్డు ఎక్కి నిరసన వ్యక్తం చేస్తున్న రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమాధానం ఇచ్చుకోవాలి. పరస్పర విమర్శలు,ఆందోళనలతో రైతులను మోసం చేసే యత్నాలను కట్టిపెట్టాలి. ఇకపోతే తెలంగాణలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల ఆహారధాన్యాల ఉత్పత్తి పెరిగిందని సిఎం రేవంత్ రెడ్డి ఇటీవల నీతి ఆయోగ్ సమావేశలోనూ ప్రకటించారు. వరిధాన్యం ఉత్పత్తితో దేశానికే ధాన్యాగారంగా మారింది. ఆహారపంటల ఉత్పత్తిలో దేశంలో పంజాబ్ తర్వాత తెలంగాణ నిలిచిందని కేంద్రం కూడా ఒప్పుకుంది. అయితే ఆహారధాన్యాల ఉత్పత్తిలో రైతులు పడుతున్న కష్టాలను ప్రభుత్వాలు ఏనాడూ గుర్తించడం లేదు. ఇకపోతే స్థాయికి మించి ఉత్పత్తి జరిగినప్పుడు వాటినేం చేయాలన్నది కేంద్రమే ఆలోచించాలి. వరిధాన్యాన్నే తీసుకుంటే.. దక్షిణాది రాష్ట్రాల్లోనే బియ్యాన్ని ఆహారంగా ఎక్కువగా తీసుకుంటారు. ఉత్తర భారతంలో గోధుమ ప్రధాన ఆహారం. దేశీయ అవసరాలకు మించి వరిధాన్యం ఉత్పత్తి అయినప్పుడు ఆ ధాన్యాన్ని ఎగుమతి చేయటం ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలి. అనేక దేశాలు అన్నం కోసం అల్లాడుతున్నాయి. మనదేశంలో కూడా చాలామందికి నేటికీ తిండిగింజలకు నోచుకోవడం లేదు. వరిధాన్యం ఉపయోగించుకునేందుకు వ్యవసాయా ధారిత పరిశ్రమలు నెలకొల్పాలి. ఇవేవీ చేయకుండానే ఇప్పటికే నిల్వలు పేరుకుపోయాయని, అవసరాని కన్నా ఉత్పత్తి ఎక్కువ ఉంటే తామేమీ చేయలేమని చేతులెత్తేయటం బాధ్యతారాహిత్యమే కాగలదు. ధాన్యం సేకరణలో విస్పష్ట విదానం ఉండాలి. తెలంగాణ, ఇప్పుడిప్పుడే కష్టాల నుంచి గ్టటెక్కుతున్నది. గతంలో 40 లక్షల ఎకరాలకు మించని సాగు భూమి, నేడు కోటి 20 లక్షల ఎకరాలకు చేరుకున్నది. ఈ నేపథ్యంలోనే తెలంగాణలో ప్రధాన పంట అయిన వరి దిగుబడి రికార్డు స్థాయిలో వచ్చింది. రాష్ట్ర అవసరాలనే తీసుకుంటే ఒక పంటలో వచ్చే ధాన్యమే సరిపోతుంది. మిగతా ధాన్యాన్ని కొనాల్సిన బాధ్యత కేంద్రానిదే కాగలదు. ధాన్యం కొనుగోళ్లలో ఉన్న తిరకాసును పక్కన పెట్టాలి. కేంద్ర, రాష్ట్రాల మధ్య సంబంధాలు తీవ్ర ఘర్షణపూరితంగా మారకుండా చూసుకోవాలి. ఎపిలోనూ ధాన్యం కొనుగోళ్ల కోసం రైతులు నానా అగచాట్లు పడుతున్నారు. ఈ క్రమంలో కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు నత్తనడకన సాగుతున్నాయి. కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చి 20 రోజులైనా లారీలు రావడం లేదనే సాకుతో కాంటా వేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ యాసంగి సీజన్లో ప్రభుత్వం మండలాల వారీగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. అయితే ఏ ఒక్క కేంద్రంలోనూ కొనుగోళ్లు సక్రమంగా జరగకపోవడంతో రైతులు రోజుల తరబడి అక్కడే పడిగాపులుకాస్తున్నారు. సరిపడా గన్నీ బ్యాగులు లేవని, కొనుగోలు చేసిన ధాన్యం లోడింగ్ కోసం లారీలు రావడం లేదని నిర్వాహకులు సాకులు చెప్తుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కొనుగోలు కేంద్రాల్లో పక్షపాతం చూపిస్తూ.. నిర్వాహకులు తమకు అనుకూలంగా ఉన్న వారి ధాన్యం ముందుగా కాంటా వేసి.. మిగతా వారిని పట్టించుకోవడం లేదని,పైగా తేమశాతం పేరుతో సాకులు చెప్తూ నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని కోరుతున్నారు. నిజానికి ఏటా కనిపించే సమస్యలే. కానీ పక్కాగా చర్యలు మాత్రం తీసుకోవడం లేదు. మిల్లర్లు, దళారులు,ప్రభుత్వ అధికారులు అందరూ రైతు దోపిడీలో భాగస్వాములే కావడం దారుణం.

# పెరుగుతున్న కరోనా కేసులు

## కేరళలో 400 దాటిని కేసుల సంఖ్య



**న్యూఢిల్లీ, మే 26:** దేశంలో మరోసారి కరోనావైరస్ కలకలం సృష్టిస్తోంది. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో కొత్త కేసులు నమోదవుతున్నాయి. దీంతో సర్వత్రా ఆందోళన నెలకొంది. అన్ని రాష్ట్రాలు కరోన పట్ల జాగ్రత్తలు తీసుకుం టున్నాయి. దిల్లీలో ప్రస్తుతం 104 మంది వైరస్తో బాధ పడుతున్నారు. ఒక వారంలోనే 99 మంది దీని బారినపడటం ఆందోళన కలిగిస్తోంది. కేరళలో కేసుల సంఖ్య 400 దాటింది. దేశవ్యాప్తంగా క్రియాశీల కేసుల సంఖ్య 1009గా ఉండగా.. వారం వ్యవధిలో 750 మందికి కొత్తగా కరోనా సోకిందని సోమవారం ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. కేసులపరంగా కేరళ మొదటి స్థానంలో ఉండగా.. తర్వాత మహారాష్ట్ర, దిల్లీ, గుజరాత్, కర్ణాటక, ఉత్తర్ప్రదేశ్, పశ్చిమబెంగాల్లో వైరస్ తీవ్రత కనిపిస్తోంది. తాజాగా బిహార్లో తొలి కేసు నమోదైంది. కేసులు నమోదవుతున్నప్పటికీ.. తీవ్రత తక్కువేనని ఇటీవల కేంద్ర ఆరోగ్యశాఖ పేర్కొంది. అయినా అప్రమత్తంగా ఉంటూ పరిస్థితులను పర్యవేక్షిస్తున్నామని తెలిపిన సంగతి తెలిసిందే. ఇటీవల ఆసియా దేశాలు మరీ ముఖ్యంగా హాంకాంగ్, సింగపూర్, థాయ్లాండ్తోపాటు చైనాలోనూ వ్యాప్తి విపరీతంగా ఉంది. వారానికి వేల సంఖ్యలో కేసులు వె లుగు చూస్తున్నాయి. వైరస్ వ్యాప్తికి జేఎన్.1 వేరియంట్, దాని ఉ పరకాలే కారణంగా అధికారులు చెబుతున్నారు. జేఎన్.1 ఉపరకాలైన ఎల్ఎఫ్.7, ఎన్బీ.1.8 వేరియంట్ల వ్యాప్తి అధికంగా ఉందని ఇటీ-వల సింగపూర్ ఆరోగ్యశాఖ తెలిపింది. జ్వరం, ముక్కు కారడం, గొంతునొప్పి, తలనొ ప్పి, నీరసం వంటి స్వల్ప లక్షణాలు కనిపిస్తున్నాయని, బాధితులు నాలుగు రోజుల్లో కోలుకుంటు-న్నారని వైద్య నిపుణులు వెల్లడించారు. అవే ఉపరకాలను భారత్లో గుర్తించినట్లు ఇటీవల ఇండియన్ సార్స్కోవ్-2 జీనోమిక్స్ కన్సార్టియంగత వారం వెల్లడించిన సంగతి తెలిసిందే.

# భారత్ను ద్వేషించడమే పాక్ పని

- మనకు హాని కలిగించే చర్యలతో సరి
- భారత విభజన తరవాత పాక్ సాధించింది ఇదే
- పేదరిక నిర్మూలన, ఆర్థికాభివృద్ధిపై భారత్ దృష్టి
- గుజరాత్ పర్యటనలో మరోమారు పాక్పై ప్రధాని విమర్శలు



గాంధీనగర్, మే 26: భారత్ను ద్వేషించడం, మనకు హానికలిగించే మార్గాల గురించి ఆలోచించడ మే పాకిస్తాన్ ముందున్న లక్ష్యమని ప్రధాని మోదీ మండిపడ్డారు. గుజరాత్ పర్యటనలో పాకిస్థాన్పై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ దేశం ఏకైక లక్ష్యం అదేనని అన్నారు. భారత్ మాత్రం దేశంలోని పేదరికాన్ని నిర్మూలించి ఆర్థికాభివృద్ధి సాధించే లక్ష్యంతో ముందుకెళ్తోందన్నారు. సోమవారం గుజరాత్లోని దాహోద్లో రూ.24వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. ఇటీవల భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ను ప్రశంసించిన ప్రధాని.. మన సోదరీమణుల సిందూరాన్ని తుడిచిపెట్టే దుస్సాహసానికి ఒడిగట్టిన వారి ముగింపు దగ్గరపడినట్లేనని తెలిసేలా చేశామన్నారు. దేశ విభజన తర్వాత ఏర్పాటైన పాకిస్థాన్ భారత్ పట్ల ద్వేషంతో బతుకుతోందని.. మనకు హాని చేయాలనుకుంటోందని మండిపడ్డారు. కానీ, భారత్ మాత్రం పేదరిక నిర్మూలన, ఆర్థికాభివృద్ధి సాధించడం, అభివృద్ధి చెందిన దేశంగా ఎదగడమే లక్ష్యంగా నిర్దేశించుకొని ముందుకెళ్తోందని చెప్పారు. 2014లో ఇదేరోజు తొలిసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టానని నరేంద్రమోదీ గుర్తుచేసుకున్నారు. తొలుత గుజరాత్ ప్రజలు తనను ఆశీర్వదించారని, తర్వాత కోట్లాది మంది భారతీయులు ఆశీస్సులు అందించారని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో భాజపా నేతలు ఆయన్ను ఘనంగా సత్కరించారు. ఈ పర్యటనలో దాహోద్లో వేల కోట్లు- రూపాయల అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని మోదీ ప్రారంభించారు. వెరావల్- అహ్మదాబాద్ మధ్య వందే భారత్ ఎక్స్ప్రెస్, వల్సాద్- దాహోద్ల మధ్య ఎక్స్ప్రెస్ రైలుకు జెండా ఊపారు. ఎలక్ట్రిక్ లోకోమోటివ్ తయారీ కేంద్రాన్ని ప్రారంభించారు. 'దేశాన్ని వికసిత్ భారత్ దిశగా మార్చేందుకు 140 కోట్ల మంది ప్రజలు ఐక్యంగా పనిచేస్తున్నారు. ఈ 11 ఏళ్లలో ఎన్నో నిర్ణయాలు తీసుకున్నాం. దశాబ్దాల నాటి సంకెళ్లను బద్దలు కొట్టి, దేశాన్ని తయారీ కేంద్రంగా మార్చుతున్నాం. కార్లు, ఫోన్లు, బొమ్మలు, ఆయుధాలు ఎగుమతి చేస్తున్నాం. మూడు సంవత్సరాల క్రితం ఈ ప్లాంట్కు శంకుస్థాపన చేశాను. దీనిపై ఎన్నో విమర్శలు వినిపించాయి. ఎన్నికల సమయం కాబట్టి ప్లాంట్కు పునాది వేశారు కానీ ఏ నిర్మాణాలు చేపట్టరని విమర్శించారు. కానీ ఈ రోజు ఇక్కడ ఎలక్ట్రిక్ లోకోమోటివ్ తయారైంది. అది మనకు కనిపిస్తోందని మోదీ అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయిన తర్వాత, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేడు తన సొంత రాష్ట్రం గుజరాత్ లో పర్యటిస్తున్నారు. ఆయన రూ.77 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఐదు నగరాల్లో నాలుగు రోడ్ షోలు, మూడు బహిరంగ సభల్లో ప్రధాని ప్రసంగించ నున్నారు. దీనితో పాటు-, 'మేక్ ఇన్ ఇండియా' కింద, దాహోద్లో రూ. 21 వేల కోట్లకు పైగా వ్యయంతో ఏర్పాటు- చేసిన రైల్వే ఉత్పత్తి యూనిట్ను ఆయన ప్రారంభించారు. తన రెండు రోజుల పర్యటనలో మొదటి రోజున, ప్రధాని వడోదర, భుజ్, అహ్మదాబాద్లలో రోడ్ షోలు నిర్వహించనున్నారు. సోమనాథ్-అహ్మదాబాద్ వందే భారత్ రైలును ప్రధాని జెండా ఊపి ప్రారంభించారు. ఆపరేషన్ సిందూర్ సైనిక చర్య కాదని అన్నారు. ఇది మన భారతీయుల సంస్కృతి, భావాల వ్యక్తీకరణ. ఉగ్రవాదాన్ని వ్యాప్తి చేసే వారు మోదీతో పోటీ- పడటం ఎంత కష్టమో కలలో కూడా ఊహించి ఉండరు. పిల్లల ముందే తండ్రిని కాల్చి చంపారు. ఈరోజు కూడా ఆ ఫోటోలు చూసినప్పుడు నా రక్తం మరిగిపోతుంది. ఇది 140 కోట్ల మంది భారతీయులకు సవాలు విసిరింది. కాబట్టి మోదీ దేశస్థులు అతనికి ఇచ్చిన పనిని చేశాడు. మోదీ తన త్రివిధ సైన్యాలకు స్వేచ్ఛా హస్తం ఇచ్చారు. మన సైన్యం గత కొన్ని దశాబ్దాలుగా ప్రపంచం చూడనిది చేసింది. సరిహద్దు వెంబడి పనిచేస్తున్న తొమ్మిది అతిపెద్ద ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. ఏప్రిల్ 22వ తేదీన పాక్ ఆడిన ఆటను మే 6వ తేదీ రాత్రి 22 నిమిషాల్లోనే మేము నాశనం చేసాము. కానీ పాకిస్తాన్ సైన్యం సాహసోపేతంగా వ్యవహరించినప్పుడు, మన సైన్యం పాకిస్తాన్ సైన్యాన్ని ఓడించింది అని మోదీ అన్నారు.అనంతరం రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ.. 2022లో ఆధునిక ఎలక్ట్రిక్ ఇంజిన్లను తయారు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. 2023లో ఆ దిశగా పని మొదలైంది. ఇప్పుడు ఆ ఫ్యాక్టరీ సిద్ధమైందని వెల్లడించారు. వేదికవద్దకు చేరుకోవడానికి ముందు మోదీ ర్యాలీలో పాల్గొన్నారు. ప్రజలకు అభివాదం చేశారు. ఆ ర్యాలీలో కర్నల్ సోఫియా ఖరేషీ కుటుంబం పాల్గొంది. వారు మోదీపై పూలు చల్లి ఘనస్వాగతం పలికారు. ఆపరేషన్ సిందూర్ వివరాలను మీడియాకు వివరించడంతో సోఫియా పేరు వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే.

# కాళేశ్వరంలో ముగింపునకు పుష్కరాలు

## చివరిరోజు భారీగా తరలివచ్చిన భక్తులు



**కాళేశ్వరం, మే 26:** కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాలు ఘనంగా సాగుతున్నాయి. సోమ వారంతో పుష్కరాలు ముగియనున్నాయి. దీంతో చివరి రోజైన సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. పవిత్ర త్రివేణి సంగమంలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం కాళేశ్వర ముక్తేశ్వరస్వామిని దర్శించుకుంటున్నారు. ముగింపు వేడుకలను అట్టహాసంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు- చేస్తున్నారు. తెలంగాణలో సరస్వతి నది పుష్కరాలు మే 15న ప్రారంభమైన సంగతి తెలిసిందే. కాళేశ్వరంలో ఆధ్యాత్మికతతో శోభిల్లిన సరస్వతి పుష్కరాలు నేటితో ముగియనున్నాయి. త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానాల కోసం వేలాదిమంది భక్తులు పోటెత్తారు. వేకువజాము నుంచే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, చత్తీస్గఢ్ రాష్ట్రాల నుండి భక్తులు తరలివచ్చారు. భక్తులు త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించి నదిమాతకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. పలువురు దంపతులు కలిసి త్రిగుణాత్మక నదుల సాన్నిధ్యంలో స్నానం చేసి పుణ్యఫలాన్ని అందుకుంటు-న్నారు. తీరం వెంట సైకత లింగాలను ఏర్పాటు- చేసి భక్తులు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. అలాగే, పితృదేవతలకు శ్రాద్ధకర్మలతో తీరాన్ని పరిపూర్ణంగా అలాగే పుష్కరాల ముగింపు సందర్భంగా పూజారులు చండీ హోమాన్ని నిర్వహించనున్నారు. చివరి రోజు కావడంతో అధికారులు భారీగా భక్తుల రాకను ఊహించి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు- చేశారు. సరస్వతీ మాత, శుభానందదేవి అమ్మవారుల దర్శనార్థం లక్షలాది మంది భక్తులు తరలివచ్చారు. ఒకవైపు భక్తి భావన, మరోవైపు భక్తుల ఉత్సాహంతో కాళేశ్వరం పుష్కర క్షేత్రంగా ప్రకాశించింది.

# చురుకుగా కదులుతున్న నైరుతి

## బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే ఛాన్స్

**హైదరాబాద్, మే 26:** నైరుతి రుతుపవనాలు చురుకుగా కదులుతున్నాయి. ప్రస్తుతం రుతుపవనాలు లక్షద్వీప్, కే రళ రాష్ట్రంలో పూర్తిగా.. కర్ణాటక, తమిళనాడులోని కొన్ని ప్రాంతాల్లో విస్తరించాయి. వచ్చే రెండ్రోజుల్లో మధ్య అరేబియన్ సముద్రంలోని కొన్ని ప్రాంతాలు, గోవా, మ హారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్లోని మరికొన్ని ప్రాంతాలకు విస్త రించే అవకాశం ఉన్నదని వాతావరణశాఖ తెలిపింది. దక్షిణ కొంకణ్ తీరంలో రత్నగిరి, దాపోలి మధ్యలో వాయుగుండం తీరం దాటే అవకాశమున్నట్టు పేర్కొ న్నది. 27న పశ్చిమ మధ్య, సమీప ఉత్తర బంగాళాఖా తం ప్రాంతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశము న్నట్టు వివరించింది. ఆదివారం ఉ మ్మడి ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అకక్కడక్కడ ఉరుములు, మెరుపులతో గంటకు 30నుంచి 40 కిలోమీటర్ల ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసినట్టు పేర్కొన్నది. సోమ, మంగళవారాల్లో కొన్ని చోట్ల భారీ వర్షాలు కురవడంతోపాటు-, పలు ప్రాంతాల్లో పిడుగులు పడేఅవకాశం ఉండటంతో ప్రజ లు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. మరోవైపు అరేబియా సముద్రంలోని వాయుగుండం, ఉత్తర బంగా ళాఖాతంలో ఏర్పడే అల్పపీడనం ప్రభావంతో ఏపీలో మూడ్రోజులు భారీ వర్షాలతోపాటు, సముద్రతీరం వెంబ డి గంటకు 40-50కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. కాగా ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలంలో అత్యధికంగా 12.52సెం.మీ వర్షపాతం నమోదైంది.

# క్వాలిఫయర్-1కు పంజాబ్

## అదరగొట్టిన ఆర్య, ఇంగ్లిస్

## 7 వికెట్లతో ముంబై చిత్తు



జైపూర్: ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టిన పంజాబ్ కింగ్స్.. ఐపీఎల్ ప్లేఆఫ్స్‌లో టాప్-2 బెర్త్‌ను ఖరారుచేసుకొంది. జోష్ ఇంగ్లిస్ (42 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్స్‌లతో 73), ప్రియాన్ష్ ఆర్య (35 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్స్‌లతో 62) అర్ధ శతకాలతో అదరగొట్టడంతో..సోమవారం జరిగిన కీలక మ్యాచ్‌లో పంజాబ్ 7 వికెట్లతో ముంబై ఇండియన్స్‌ను ఓడించింది. తొలుత ముంబై 20 ఓవర్లలో 184/7 స్కోరు చేసింది. సూర్యకుమార్ (39 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లతో 57) హాఫ్ సెంచరీ చేయగా.. రికెల్టన్ (27), హార్దిక్ (26), రోహిత్(24) ఫర్వాలేదనిపించారు. అర్ష్‌దీప్, జాన్సెన్, వైశాక్ తలో 2 వికెట్లు తీశారు. ఛేదనలో పంజాబ్ 18.3 ఓవర్లలో 187/3 స్కోరు చేసి గెలిచింది. శ్రేయాస్ (26 నాటౌట్) రాణించాడు. శాంట్నర్‌కు 2 వికెట్లు దక్కాయి. 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా ఇంగ్లిస్ నిలిచాడు.

**సునాయాసంగా..:**

ఛేదనలో ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్ (13) స్వల్ప స్కోరుకే వెనుదిరిగినా.. ఆర్య, ఇంగ్లిస్ రెండో వికెట్‌కు 109 పరుగుల భాగస్వామ్యంతో జట్టును గెలుపు బాటలో నిలిపారు. ముంబై పేసర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో పవర్‌ప్లేలో పంజాబ్ 47/1తో నిలిచింది. వీరిద్దరూ 12వ ఓవర్‌లో అర్ధ శతకాలు పూర్తి చేసుకొన్నారు. అయితే, 15వ ఓవర్‌లో ఆర్యను అవుట్ చేసిన శాంట్నర్.. వీరి భాగస్వామ్యాన్ని విడదీశాడు. చివరి 5 ఓవర్లలో పంజాబ్ విజయానికి 39 పరుగులు కావల్సి ఉండగా.. ఇంగ్లిస్, శ్రేయాస్ అయ్యర్ 28 పరుగుల భాగస్వామ్యంతో వేగంగా ముగించే ప్రయత్నం చేశారు. 15 బంతుల్లో 14 పరుగులు అవసరపడగా.. ఇంగ్లిసను శాంట్నర్ ఎల్బీ చేశాడు. కానీ, రెండు సిక్స్‌లు బాదిన అయ్యర్.. మరో 9 బంతులు మిగిలుండగానే జట్టును గెలిపించాడు.

**ఆదుకొన్న సూర్య:**

సూర్యకుమార్ అర్ధ శతకంతో ఆదుకోవడంతో.. ముంబై పోరాడగలిగే స్కోరు చేసింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ముంబైకి ఓపెనర్లు రికెల్టన్, రోహిత్ శర్మ తొలి వికెట్‌కు 45 పరుగుల భాగస్వామ్యంతో నిలకడైన ఆరంభాన్నిచ్చారు. ఆరో ఓవర్‌లో రికెల్టన్‌ను జాన్సెన్ క్యాచవుట్ చేశాడు. 9వ ఓవర్‌లో జేమిసన్ బౌలింగ్‌లో సూర్య 6,4,4 బాదినా.. ఆ తర్వాతి ఓవర్‌లో బ్రార్ బౌలింగ్‌లో వధేరా అద్భుత క్యాచ్‌తో రోహిత్ వెనుదిరిగాడు. దీంతో రెండో వికెట్‌కు 36 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. తిలక్ వర్మ (1), విల్ జాక్స్ (17) స్వల్ప స్కోర్లకే వెనుదిరిగారు. ఈ దశలో హార్దిక్ పాండ్యా కొంత ఊపుతెచ్చాడు. డకౌటయ్యే ప్రమాదం నుంచి తప్పించుకొన్న పాండ్యా.. ఆ తర్వాత స్కోరువేగం పెంచే ప్రయత్నం చేశాడు. కానీ, 17వ ఓవర్‌లో జాన్సెన్ బౌలింగ్‌లో సిక్స్ బాదిన హార్దిక్.. ఆ తర్వాతి బంతికే వెనుదిరిగాడు. చివరి మూడు ఓవర్లలో సూర్య, నమన్(20) ఆరో వికెట్‌కు వేగంగా 31 పరుగులు జోడించడంతో.. ముంబై స్కోరు 180 దాటింది. 19వ ఓవర్‌లో వైశాక్ బౌలింగ్‌లో నమన్ రెండు సిక్స్‌లు, సూర్య రెండు బౌండ్రీలు సాధించడంతో మొత్తం 23 రన్స్ లభించాయి. ఆఖరి ఓవర్‌లో నమన్, సూర్యను అర్ష్‌దీప్ అవుట్ చేశాడు.

**స్కోరుబోర్డు**


ముంబై: రికెల్టన్ (సి) అయ్యర్ (బి) జాన్సెన్ 27, రోహిత్ (సి) వధేరా (బి) బ్రార్ 24, సూర్య (ఎల్బీ) అర్ష్‌దీప్ 57, తిలక్ (సి) అర్ష్‌దీప్ (బి) వైశాక్ 1, జాక్స్ (సి) జాన్సెన్ (బి) వైశాక్ 17, హార్దిక్ (సి) ఇంగ్లిస్ (బి) జాన్సెన్ 26, నమన్ (సి) ఆర్య (బి) అర్ష్‌దీప్ 20, శాంట్నర్ (నాటౌట్) 1బీ ఎక్స్‌ట్రాలు: 11బీ మొత్తం: 20 ఓవర్లలో 184/7బీ వికెట్ల పతనం: 1-45, 2-81, 3-87, 4-106, 5-150, 6-181, 7-184బీ బౌలింగ్: అర్ష్‌దీప్ 4-0-28-2, జేమిసన్ 4-0-42-0, జాన్సెన్ 4-0-34-2, హర్‌ప్రీత్ బ్రార్ 4-0-36-1, వైశాక్ 4-0-44-2.


పంజాబ్: ప్రియాన్ష్ (సి) సూర్య (బి) శాంట్నర్ 62, ప్రభ్‌సిమ్రన్ (సి) అశ్వని కుమార్ (బి) బుమ్రా 13, ఇంగ్లిస్ (ఎల్బీ) శాంట్నర్ 73, శ్రేయాస్ (నాటౌట్) 26, నేహల్ (నాటౌట్) 2, ఎక్స్‌ట్రాలు: 11బీ మొత్తం: 18.3 ఓవర్లలో 187/3బీ వికెట్ల పతనం: 1-34, 2-143, 3-171బీ బౌలింగ్: బౌల్ట్ 3.3-0-36-0, దీపక్ చాహర్ 3-1-28-0, బుమ్రా 4-0-23-1, శాంట్నర్ 4-0-41-2, హార్దిక్ 2-0-29-0, అశ్వని కుమార్ 1-0-16-0, విల్ జాక్స్ 1-0-11-0.



# చివరి దశకు ధోనీ కెరీర్

**చెన్నై:** చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని రిటైర్మెంట్ వార్త మరోసారి హాట్ టాపిక్ అవుతోంది. రవిశాస్త్రి అడిగిన ప్రశ్నకు బదులిస్తూ.. ప్రతి సంవత్సరం మైదానంలోకి తిరిగి దిగడం ఒక సవాలుగా మారిందన్నాడు ధోనీ. అతడి సారథ్యంలో చెన్నై జట్టు 5 ఐపీఎల్ ట్రోఫీలు సాధించింది. చెన్నై సూపర్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్ మధ్య IPL 2025లో 66వ మ్యాచ్ జరుగుతోంది. ఈ మ్యాచ్‌లో టాస్ కోసం GT కెప్టెన్ శుభ్‌మన్ గిల్, CSK కెప్టెన్ ధోని కూడా వచ్చారు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ధోని ఫస్ట్ బ్యాటింగ్ చేయాలని నిర్ణయించుకున్నారు. ధోని టాస్ సమయంలో పిచ్, వాతావరణం గురించి మాట్లాడిన తర్వాత తన జట్టు గురించి వివరించాడు. సీజన్ తో ముగిసినట్లేనా అని అడిగిన ప్రశ్నకు ధోనీ బదులిస్తూ.. తన శరీరం ఇంకా సహకరిస్తోందని, కానీ ప్రతి సంవత్సరం తిరిగి రావడానికి ఒక కొత్త సవాలు ఎదురవుతుంది. బాడీ మెయింటెనెన్స్ చాలా అవసరం. కెరీర్ చివరి దశలో ఉన్నానని నాకు తెలుసు. ఈ సమయంలో ఏ ఆటగాడికైనా ఇలాగే ఉంటుంది. జాతీయ జట్టుకు ప్రాతినిథ్యం వహించాను, 18 ఏళ్లు ఐపీఎల్ ఆడాను. అయతే శరీరం సహకరించేందుకు తన ఫిట్ నెస్ గురించి చూసుకున్న వారికి ధన్యవాదాలు తెలిపాడు. ఈ సీజన్‌లో మొదట రుతురాజ్ గైక్వాడ్ చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్‌గా ఉన్నాడు. రుతురాజ్ గాయంతో ఐపీఎల్ సీజన్ మధ్యలోనే వైదొలగడంతో ధోనీ చేతికి సీఎస్కే పగ్గాలు వచ్చాయి. వచ్చే సీజన్‌లో రుతురాజ్ మళ్ళీ CSK కెప్టెన్‌గా కనిపించవచ్చు. ధోనీ వచ్చే సీజన్ ఆడినా కెప్టెన్ గా మాత్రం అతడు ఉండడు. రుతురాజ్ లేక మరో ప్లేయర్ కెప్టెన్‌గా వ్యవహరిస్తారు. అందుకే సీఎస్కే కెప్టెన్‌గా ధోనీ చివరి మ్యాచ్ ఆడేశాడని భావించవచ్చు.ఎంఎస్ ధోని వచ్చే ఐపీఎల్ సీజన్‌లో ఆడతాడా లేదా అనే దాని గురించి ఇంకా ఎటువంటి ప్రకటన చేయలేదు. తన శరీరం సహకరిస్తే వచ్చే సీజన్లో మళ్లీ మైదానంలో కనిపిస్తా అని ఇటీవల చెప్పాడు. మరో సీజన్ అంటే 8 నెలలు టైం ఉంటుందని, అప్పటికీ శరీరం సహకరిస్తే సీఎస్కే మేనేజ్‌మెంట్‌కు తన పరిస్థితి తెలియజేస్తానని ధోనీ స్పష్టం చేయడం తెలిసిందే.





# పూరీలో బోట్ బోల్తా..

## ప్రమాదం నుంచి బైటపడ్డ సౌరభ్ గంగూలీ ఫ్యామిలీ

**ఒడిషా:** సౌరభ్ గంగూలీ సోదరుడు , ఆయన భార్య ఒడిషాకు వెళ్లారు. అక్కడ స్పీడ్ బోట్ లో ఎక్కి సముద్రంలోకి వెళ్లారు. ఇంతలో స్పీడ్ బోట్ కాస్త బోల్తా పడింది. ఈ ఘటనతో ఒక్కసారిగా కుటుంబం టెన్షన్ కు గురైంది. సమయానికి లైఫ్ జాకెట్ ఉండటం వల్ల ప్రాణాలతోబైటపడ్డారని చెప్పుకొవచ్చు. వివరాల్లోకి వెళితే, స్నేహాశీష్ గంగూలీ, ఆయన భార్య అర్పిత పూరీ సముద్ర తీరంలో వాటర్ గేమ్స్ ఆడుతున్నారు. దీనిలో భాగంగా స్పీడ్ బోట్ ఎక్కి అక్కడ సర్ఫింగ్ చేస్తున్నారు. ఇంతలో ఒక్కసారిగా బోట్ బోల్తా పడింది. దీంతో బోట్ లో ఉన్న గంగూలీ సోదరుడు,ఆయన భార్య ఇద్దరు కూడా నీళ్లలోకి పడిపోయారు. కానీ వారు లైఫ్ జాకెట్ వేసుకుని ఉండటం వల్ల ప్రాణాలతో బైటపడ్డారు. వెంటనే అక్కడున్న మిగత బోట్ వారు వేగంగా స్పందించి, అక్కడకు రావడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదానికి బోటు నిర్వాహకుల నిర్లక్ష్యమే కారణమని అర్పిత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటన జరిగినప్పుడు బోటులో తగినంత మంది ప్రయాణికులు లేరని ఆమె ఆరోపించారు. ఈ సందర్భంగా అర్పిత మాట్లాడుతూ, "సముద్రంలో అలల తీవ్రత ఎక్కువగా ఉందని, ఒక్కో స్పీడ్‌బోటులో 10 మంది ప్రయాణికులు ఉండాలన్నారు . కానీ డబ్బులకు కక్కుర్తి పడి తక్కువ మందితొ బోట్ ను తీయడం వల్ల.. తెలికైన బోట్ అలల తాకిడికి తిరగబడిందని చెప్పుకొచ్చింది.





# హ్యాట్రిక్ విజయంతో టోర్నీ ముగించిన సన్‌రైజర్స్

**కోల్‌కతా:** ఐపీఎల్ 2025లో భాగంగా కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ విజృంభించింది. బ్యాటింగ్‌తో భారీ టార్గెట్‌ను నిర్దేశించి బౌలింగ్‌లో కూడా అదరగొట్టింది. దీంతో కొండంత లక్ష్యాన్ని చేరుకోలేక కోల్‌కతా చతికలపడింది. 168 పరుగులకే ఆలౌట్ అయింది. 110 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. అయితే ఇప్పటికే రెండు జట్లు కూడా ప్లేఆఫ్స్ రేసు నుంచి వైదొలిగిన విషయం తెలిసిందే. హ్యాట్రిక్ విజయంతో టోర్నీని ముగించింది సన్?రైజర్స్ జట్టు. తొలుత సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 278 పరుగులు చేసింది. హెన్రిచ్ క్లాసెన్ (105లిబీ 39 బంతుల్లో 6 ఫోర్లు, 9 సిక్స్‌లు) శతకంతో దుమ్మురేపాడు. ట్రావిస్ హెడ్ (76బీ 40 బంతుల్లో 6 ఫోర్లు, 6 సిక్స్‌లు) అదరగొట్టాడు. అభిషేక్ శర్మ (32బీ 16 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) క్రీజులో ఉన్నంతసేపు కూడా మెరుపులు మెరిపించాడు. ఇషాన్ కిషన్ (29బీ 20 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్) ఆకట్టుకున్నాడు. కోల్‌కతా బౌలర్లలో సునీల్ నరైన్ 2, వైభవ్ అరోరా ఒక వికెట్ పడగొట్టారు. కొండంత లక్ష్యఛేదన కోసం బరిలో దిగిన కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టు, 18.4 ఓవర్లలో 168 పరుగులకు ఆలౌటైంది. మనీశ్ పాండే (37) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. హర్షిత్ రాణా (34లి) పరుగులు రాబట్టాడు. ఓపెనర్ సునీల్ నరైన్ (31బీ 16 బంతులలో 3 ఫోర్లు, 3 సిక్స్‌లు) కాస్త దూకుడుగా ఆడినా దాన్ని భారీ ఇన్నింగ్స్‌గా మాత్రం మలచలేకపోయాడు. అజింక్య రహానె (15), అంగ్‌క్రిష్ రఘువంశీ (14), రమణ్‌దీప్ సింగ్ (13), క్వింటన్ డాకాక్ (9), రింకు సింగ్ (9) తమ ఇన్నింగ్స్‌తో నిరాశపరిచారు. రస్సెల్ గోల్డెన్ డకౌటయ్యాడు. సన్‌రైజర్స్ బౌలర్లలో జయదేవ్ ఉనద్కత్, ఇషాన్ మలింగ, హర్ష్ దూబె తలో మూడు వికెట్లు పడగొట్టారు. తమ జుట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు.



# 2025లో అద్భుతమైన ఫామ్‌లో రోహిత్ శర్మ

## మరిన్ని భారీ రికార్డులకు అడుగు దూరం



ముంబై ఇండియన్స్ స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ ఐపీఎల్ 2025లో అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. ఇప్పటివరకు ఆడిన 12 మ్యాచ్‌ల్లో రోహిత్ శర్మ 150 కంటే ఎక్కువ స్ట్రైక్ రేట్‌తో 305 పరుగులు చేశాడు. ఇందులో మూడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఈ సీజన్‌లో ముంబై తరఫున అత్యధిక పరుగులు చేసిన మూడో ఆటగాడిగా రోహిత్ శర్మ నిలిచాడు. రోహిత్ కంటే ముందు ర్యాన్ రికెల్టన్(361), సూర్యకుమార్ యాదవ్(583) మాత్రమే ఉన్నారు.పంజాబ్ కింగ్స్ జట్టుతో జరగబోయే మ్యాచ్‌లో రోహిత్ శర్మ రెండు భారీ రికార్డులపై కన్నేశాడు. ఆ మ్యాచ్‌లో రోహిత్ శర్మ మరో 67 పరుగులు చేస్తే ఐపీఎల్‌లో 7000 పరుగుల మార్కును చేరుకుంటాడు. రోహిత్ ఆ ఘనతను సాధించిన రెండో బ్యాటర్ అవుతాడు. ఐపీఎల్‌లో విరాట్ కోహ్లీ మాత్రమే ఈ అరుదైన ఘనతను సాధించాడు. విరాట్ కోహ్లీ ఖాతాలో 8552 పరుగులు ఉండగా.. రోహిత్ శర్మ ఖాతాలో 6933 పరుగులు ఉన్నాయి. విరాట్, రోహిత్ తర్వాత క్యాష్ రీచ్ లీగ్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళు ్లగా శిఖర్ ధావన్(6769), డేవిడ్ వార్నర్(6565), సురేష్ రైనా(5528) ఉన్నారు. ఈ చారిత్రాత్మక విజయానికి చేరువలో ఉన్న రోహిత్ శర్మ ఐపీఎల్ 2025 ప్లేఆఫ్ మ్యాచ్‌లలో కూడా ఈ రికార్డును సాధించే అవకాశం ఉంది. ఎందుకంటే ముంబై ఇండియన్స్ ఇప్పటికే ప్లేఆఫ్స్‌లో తన స్థానాన్ని నిర్ధారించుకుంది. ఇది కాకుండా, రోహిత్ శర్మ ఐపీఎల్‌లో 300 సిక్సర్లు కొట్టిన రెండో ఆటగాడిగా నిలిచేందుకు కేవలం 3 సిక్సర్ల దూరంలో ఉన్నాడు. హిట్‌మ్యాన్ తన ఐపీఎల్ కెరీర్‌లో 297 సిక్సర్లు కొట్టాడు. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక సిక్సర్లు కొట్టిన రికార్డు క్రిస్ గేల్ పేరిట ఉంది, అతను 357 సిక్సర్లు కొట్టాడు.




# 28న మిరాయ్ మూవీ టీజర్

హనుమాన్' మూవీతో తేజ సజ్జా మార్కెట్ ఎలా పెరిగిందో తెలిసిందే. ఒక్కసారిగా పాన్ ఇండియా హీరో అయ్యాడు. తెలుగు సూపర్ హీరోగా మారిపోయాడు. దీంతో తన తదుపరి ప్రాజెక్ట్‌లు ఆచితూచి ఎంచుకుంటూ వస్తున్న తేజ, ప్రస్తుతం 'మిరాయ్' అనే చిత్రంలో ఫుల్ బిజీగా ఉన్నాడు. సూపర్ యోధ పాత్ర కోసం మరోసారి కంప్లీట్‌గా మేకోవర్ అయ్యారు తేజ. మనోజ్ మంచు విలన్‌గా, రీతికా నాయక్ కథానాయికగా నటిస్తున్న ఈ సినిమాకు సంబంధించి ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, స్పెషల్ గ్లింప్స్ సినిమాపై భారీ అంచనాలు పెంచాయి. ఇక తాజాగా ఇప్పుడు మూవీ టీం నుంచి అప్డేట్ అయితే వచ్చింది. మే 28న టీ-జర్ రాబోతున్నట్లు- ప్రకటించారు. మిరాయ్ టీజర్ వచ్చిన తర్వాత లెక్క వేరేలా ఉంటు-ందని టీ-ం హైప్ పెంచేస్తోంది. కాగా ఈ ప్రకటనలో భాగంగా ఓ పోస్టర్ కూడా రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో తేజ రన్నింగ్ - ట్రైన్ పై వెళ్తు కనిపించాడు. ఇక వీరికి తగ్గట్టు-గా రానా కూడా మిరాయ్ మీద అంచనాలు పెంచే పనిలో పడ్డారు. కాగా ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా 8 భాషల్లో, 2డీ, 3డీ ఫార్మాట్లలో గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారు.



# అంజలి టాలెంట్‌ను గుర్తించని టాలీవుడ్

హీరోయిన్ అంజలి గురించి పరిచయం అక్కర్లేదు. తెలుగు అమ్మయి అయినప్పటికి తమిళంలో స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. టాలీవుడ్‌లో మాత్రం ఎప్పుడూ ఛాన్సుల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి. వెంకీ, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, రామ్ చరణ్ వంటి స్టార్ హీరోలు జతకట్టిన.. అవకాశాలు మాత్రం దక్కడం లేదు. ఆమె మంచి నటిగా గుర్తింపు పొందినా పెద్దగా పట్టించుకోవడం లేదు. ప్రజెంట్ ఆమె చేతిలో ఒక్కటంటే ఒక్క తెలుగు సినిమా కూడా లేదు. గీతాంజలి మళ్లీ వచ్చింది, గేమ్స్ ఆఫ్ గోదావరి, గేమ్ ఛేంజర్ లాంటి వరుస ఫ్లాపులు ఆమెకు ఛాన్సులు లేకుండా చేస్తున్నాయి. గ్లామర్ షో చేస్తూ టాలెంట్ ఉన్నప్పటికి.. టాలీవుడ్ దర్శకులు ఆమెను కన్సిడర్ చేయడం లేదు. కానీ..తెలుగు ఇండస్ట్రీ కాదంటున్నా.. తమిళ చిత్ర పరిశ్రమ అంజలికి ఎప్పుడూ ఛాన్సులు ఇస్తూనే ఉంది. రీసెంట్‌గా 'మదగజరాజా'తో బ్లాక్ బస్టర్ అందుకున్న ఈ తెలుగమ్మాయి.. ప్రస్తుతం కోలీవుడ్‌లో రెండు సినిమాలు చేస్తోంది. 'ఈగై' తో పాటు- 'పరందు పో' అనే మూవీ చేస్తోంది. పరాయి ఇండస్ట్రీ హీరోయిన్స్ ని కోట్లు పెట్టి తీసుకుంటారు.. కానీ తెలుగు టాలెంటెడ్ యాక్టర్స్ ను మాత్రం గుర్తించరు అనే అపవాదు ఎప్పటి నుంచో ఉంది. ఇక అంజలి విషయంలో ఇదే జరుగుతుంది.



## కన్నప్పలో ప్రభాస్ పాత్ర

# అమోఘం

### ప్రమోషన్ కార్యక్రమంలో మంచు విష్ణు

కన్నప్ప ప్రమోషన్లు జోరుగా సాగుతున్నాయి. జూన్ 27న వస్తున్న ఈ సినిమాపై అంచనాలు రోజురోజుకూ పెంచేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రభాస్, కాజల్, అక్షయ్ కుమార్, మోమన్ లాల్ కీలక పాత్రల్లో చేస్తున్న సంగతి తెలిసిందే కదా. అయితే ప్రభాస్ పాత్ర గురించి పెద్ద చర్చ జరుగుతోంది. ఇప్పటికే ప్రభాస్ పాత్ర గురించి మంచు విష్ణు రకరకాల కామెంట్లు- చేస్తూ వస్తున్నాడు. తాజాగా ప్రభాస్ పాత్ర కన్నప్పలో ఎంత టైమ్ ఉంటుందో చెప్పి అందరినీ ఆశ్చర్యానికి గురి చేశాడు. ఈ సినిమాలో ప్రభాస్ ను అతిథి పాత్ర కోసం తీసుకోవాలని ముందుగా అనుకున్నాం. కానీ తర్వాత 30 నిముషాల వరకు ప్రభాస్ పాత్రను పెంచేశాం. చివరి 50 నిముషాలు ప్రభాస్ ను ప్రేక్షకులు చూసి ఎంజాయ్ చేస్తారు. నాకు తెలిసి ఈ పాత్ర ప్రభాస్ లైఫ్ లో ది బెస్ట్ అవుతుందని నేను అనుకుంటు-న్నాను. పాత్ర అద్భుతంగా వచ్చింది.ప్రభాస్ హైట్, ఫేస్ కట్ అవన్నీ దృష్టిలో పెట్టు-కుని డిజైన్ చేశాం. ప్రభాస్ కు మా నాన్న మోహన్ బాబుకు మధ్య వచ్చే సీన్లు అద్భుతంగా ఉంటాయి. ఇందులో మోహన్‌లాల్ పాత్ర 15 నిమిషాలు, అక్షయ్ కుమార్ 10 నిమిషాలు కనిపిస్తారు. సినిమా మొత్తం3 గంటల 10 నిమిషాలు ఉంటుంది. ప్రభాస్ పాత్ర మూవీపై మంచి ఇంపాక్ట్ చూపిస్తుంది' అంటూ చెప్పారు విష్ణు.

## పవన్‌కల్యాణ్ సినిమాలు

# ఆపే దమ్ము ఎవరికీ లేదు

- హరిహర వీరమల్లు విషయంలో తప్పుగా వెళ్లింది
- థియేటర్ల బంద్ అన్నది లేనేలేదు
- మంత్రి దుర్గేశ్‌కు ఇదే విషయం చెప్పా
- మీడియా సమావేశంలో నిర్మాత దిల్ రాజ్

**హైదరాబాద్, మే 26:** పవన్ కళ్యాణ్ సినిమాలు నడవకుండా ఆపే దమ్ము ఎవరికీ లేదని, థియేటర్ల మేసివేత జరగదని నిర్మాత దిల్‌రాజ్ స్పష్టం చేశారు. గొడలవలతో అనవసరంగా థియేటర్ల మూత అంశం ప్రచారం జరిగిందన్నారు. థియేటర్ల వివాదం అంశం మీద అనేక చర్చలు జరుగుతున్న క్రమంలో నిన్న అల్లు అరవింద్ తర్వాత సోమవారం దిల్ రాజు మీడియా ముందుకు వచ్చారు. నిర్మాతలందరం ఎగ్జిబిటర్ల సమస్యలపై చర్చించాం. 'హరిహర వీరమల్లు' విషయంలో తప్పుగా వెళ్లింది. పవన్‌కల్యాణ్ సినిమాలను ఆపే దమ్ము, ధైర్యం ఎవరికీ లేదు. మంత్రి దుర్గేష్కు ఫోన్ చేస్తే థియేటర్లు మూసివేయరని స్పష్టంగా చెప్పా. తప్పుడుగా సమాచారం వచ్చిందని ఆయనకు వివరించా. జూన్ నెలంతా పెద్ద సినిమాలున్నాయి. ఈ సమయంలో సినీ పరిశ్రమను ఎలా కాపాడుకోవాలనేదే అందరి తపన అని అన్నారు. జూన్, జులై, ఆగస్టు సినిమాలకు కీలక సీజన్. ఈస్ట్ గోదావరిలో ఓ వ్యక్తితో మొదలైన సమస్య తెలంగాణకు ఆపాదించారు. సినిమా వాళ్లకు రెండూ ప్రభుత్వాలు చాలా ముఖ్యం. సినీ పరిశ్రమకు, ప్రభుత్వానికి మధ్యలో అనుసంధానంగా ఉండాలనే సీఎం రేవంత్‌రెడ్డి నన్ను ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా పెట్టారు. కళ్యాణ్‌గారు చెప్పాక పక్కింటికి వెళ్లినంత సులభంగా వెళ్లి పేపర్ పట్టుకొని టికెట్ ధరలు పెంచుకొని వస్తున్నారు. అందరం కలిసి ఐక్యంగా ఉండాలనే ఆలోచన మా దగ్గర తక్కువ. ఉత్తరాంధ్రలో మాకు డిస్ట్రిబ్యూష్రన్ ఆఫీసు ఉంది, అక్కడ 20 థియేటర్లు ఉన్నాయి. రెండు ప్రభుత్వాలు సినీ పరిశ్రమకు అండగానే ఉన్నాయి. ఛాంబర్‌లోనే కొట్టుకుంటారు. ఐక్యత లేదు. ఈ ఎపిసోడ్‌తో ఇప్పటికైనా తెర దించుదాం అని దిల్‌రాజు అన్నారు. ఇకపోతే అసలు ఈ వివాదం ఎక్కడ మొదలైంది అనే విషయం మీద ఆయన క్లారిటీ ఇచ్చారు. ఈ అంశం ఎక్కడ మొదలైంది అంటే ఏప్రిల్ 19వ తేదీన ఈస్ట్ గోదావరి డిస్ట్రిబ్యూటర్స్ ఎగ్జిబిటర్స్ అందరూ ఒక మీటింగ్ పెట్టుకున్నారు. అప్పుడు ఆ మీటింగ్ లో ఎగ్జిబిటర్లు వాళ్లకున్న సమస్యలు చెప్పుకొని రెంటల్ విధానాల్లో సినిమాలు ఆడిస్తే మాకు వర్కౌట్ కావడం లేదు కాబట్టి మాకు పర్సంటేజీ విధానం ఉంటే బాగుంటుందని డిస్ట్రిబ్యూటర్లకు చెప్పడం జరిగింది. ఈరోజు ప్రతి సినిమా



సంవత్సరంలో 150 సినిమాలు రిలీజ్ అయితే 90 సినిమాలు అందరూ పర్సంటేజ్ విధానంలోనే రిలీజ్ చేస్తున్నారు. కొన్ని సినిమాలు మాత్రమే రెంట్ ఆర్ పర్సంటేజ్ విధానాల్లో ఆడుతున్నారు. అక్కడే ఎగ్జిబిటర్లకు కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. ఈ క్రమంలోనే ఈస్ట్ గోదావరిలో డిస్ట్రిబ్యూటర్లు ఎగ్జిబిటర్లు మీటింగ్ పెట్టుకుని వారు ఈ విధానం తీసుకురావాలని కోరడం జరిగింది. అయితే డిస్ట్రిబ్యూటర్లు ఆ విషయాన్ని ఒప్పుకోలేదు. అదే విషయం మా హైదరాబాదులో ఉన్న నిర్మాతల దృష్టికి వచ్చింది. ఏప్రిల్ 26వ తేదీన నిర్మాతల గిల్డ్ మీటింగ్ జరిగింది. ఆ మీటింగ్ సమయానికి ఒకవేళ జూన్ 1వ తేదీకి వారు కోరుకున్న విధంగా పర్సంటేజీ విధానంలో సినిమాలు ఆడించకపోతే సినిమా థియేటర్లో ఆపాలమే నిర్ణయం తీసుకున్నట్లు మా దృష్టికి తీసుకువచ్చారు. ఇది ఎగ్జిబిటర్లు డిస్ట్రిబ్యూటర్లు మధ్య ఈస్ట్ గోదావరి జిల్లాలో జరిగిన సంఘటన.. అది మా గిల్డ్ దృష్టికి వచ్చినప్పుడు గిల్డ్ లో ఉన్న నిర్మాతలు అందరూ అసలు వాళ్ళకి ఎందుకు వర్కౌట్ కావడం లేదు అని ఆలోచించి, ఒక ఆరు నెలలు వారికి అవుతున్న ఖర్చు ఏమిటి వారికి వస్తున్న ఆదాయం ఏమిటి అనే విషయాలు బేరీజు వేసి వారికి ఎందుకు వర్కౌట్ అవడం లేదు అనేది పరిశీలించడం కోసం వారిని స్టేట్‌మెంట్స్ తీసుకురావాలని అడుగుదామనుకున్నాం. వచ్చినప్పుడు డిస్కషన్ లో పెట్టి నిజంగా ఎగ్జిబిటర్లకు సమస్య ఉందా లేదా అనేది పరిశీలించాలి అనుకున్నాం. నిజానికి నేను డిస్ట్రిబ్యూటర్ గా దాదాపు అన్ని ఏరియాలో కవర్ చేస్తున్నాను. ఎగ్జిబిటర్ల కష్టాలు కూడా మాకు తెలుసు. మేము నిర్మాతలుగా లేదా డిస్ట్రిబ్యూటర్లుగా బాగా డబ్బులు వస్తుంటే మొదటి వారం రెంట్ ఇస్తున్నాం రెండోవారం పర్సంటేజీ విధానం ఇస్తున్నాం. ఇది వాళ్లకు నిజంగా ఇబ్బందికరమైన విషయమే. దానికి సొల్యూషన్ మేము చాలా రోజుల నుంచి అనుకుంటు-న్నాం కానీ ఉన్న పరిస్థితుల కారణంగా నిర్మాతలు కూడా హ్యాపీగా లేరు. కాబట్టి ఆ సొల్యూషన్ రావడం లేదు. అని ఆయన అన్నారు.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463